జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 20 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దైవ స్వరూపుడు సత్యసాయి బాబా



- 102 సత్యసాయి విద్యాలయాలు.. విలువలతో కూడిన విద్య
- శ్రీ సత్యసాయి బాబా సేవలు ఆదర్శనీయం
- బాబా శత జయంత్యుత్సవాల్లో సీఎం చంద్రబాబు

**పుట్టపర్తి**

దైవ స్వరూపుడు సత్యసాయి బాబా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పుట్టపర్తిలో నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల్లో ఆయన బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. విలువలతో - మిగతా3లో




## నాకంటే ముందే బిహార్ గాలి తమిళనాడులో

- మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
- రైతులు తమ చేతికందువాను గాల్లోకి ఊపారు
- నేను రావడానికి ముందే బిహార్ గాలి ఇక్కడకు వచ్చింది
- దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళిపరిశ్రమ కీలకంగా ఉంది
- ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్నారు.
- నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది
- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం

## సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం

- ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాలతో ముందుకు వెళ్లాలి
- శ్రీసత్యసాయి జ్ఞాపకార్థం రూ.100 విలువైన స్మారక నాణేన్ని విడుదల
- శ్రీ సత్యసాయి బాబా 100వ జయంత్యుత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ







**పుట్టపర్తి**

సత్యసాయి బాబా ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దామని, ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాలతో ముందుకు వెళ్లాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంత్యుత్సవాల సందర్భంగా ఆయన బుధవారం పుట్టపర్తి వచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని వెంట సీఎం చంద్రబాబు హాజరయ్యారు. వీరితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పయ్యావుల, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాలా బిళ్లల్ని ప్రధాని, సీఎం ఆవిష్కరించారు. మొదట శ్రీ సత్యసాయి బాబా - మిగతా3లో



## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...

- బంగ్లాదేశ్ కీలక నిర్ణయం
- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు

## పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం



- ఏపీకి పెట్టుబడుల వెల్లువెత్తిస్తున్న 42 ఏళ్ల స్టాన్ ఫోర్డ్ పట్టభద్రుడు అంటూ రాయిటర్స్ కథనం...
- నారా లోకేశ్ స్పందన
- ఏపీ వృద్ధి ప్రస్థానంపై రాయిటర్స్ కథనం
- కథనంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్
- 16 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి
- పారదర్శక పాలన, సంస్కరణలే ఇందుకు కారణం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అభివృద్ధి ప్రస్థానంపై, ముఖ్యంగా తన గురించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ 'రాయిటర్స్' ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేవలం 16 నెలల వ్యవధిలోనే రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) భారీ పెట్టుబడులను ఆకర్షించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన అన్నారు. వ్యాపార నిర్వహణలో వేగం, పారదర్శకత, సాహసోపేతమైన సంస్కరణల ఎజెండాపై తమ ప్రభుత్వం స్థిరంగా దృష్టి సారించడం వల్లే ఇది సాధ్యమైందని లోకేశ్ వివరించారు. ఈ విజయాల ఫలితంగా సుపరిపాలన, ఆర్థిక పునరుజ్జీవంలో - మిగతా3లో



## వీడిన ఉత్కంఠ..


- బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు
- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

## నేను రైతు బిడ్డను.. రైతుల కష్టాలు తెలుసు

- రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా ఆదుకుంటాం
- పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,135 కోట్లు జమ
- పెండ్లిమర్రిలో బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

**పెండ్లిమర్రి**

నేను రైతు బిడ్డను.. రైతుల కష్టాలు తెలిసిన వాడిని.. వారికి ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటానని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో బుధవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి సీఎం హాజరై రెండో విడతగా ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున 46,85,838 రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అర్హులైన రైతులకు రూ.20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ - మిగతా3లో



- మృతుల్లో అగ్రనేత దేవ్‌జీ!
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీలోకి మావోయిస్టుల చొరబాట్లు పెరిగాయన్న పోలీసులు

## ఏవోబీలో తుపాకుల మోత





### మారేడుమిల్లి అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు మావోయిస్టుల మృతి.. నిన్న హిడ్మా.. నేడు దేవ్‌జీ

ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా ధృవీకరించారు. ఈ ఏడుగురిలో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు. బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో చనిపోయిన వారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని సమాచారం. మృతులను మావోయిస్టులు జోగారావు అలియాస్ టెక్ శంకర్, సీత అలియాస్ జ్యోతి, సురేశ్, గణేశ్, వాసు, అనిత, షమ్మిగా పోలీసులు గుర్తించారు.



# “రైతు కోసం పుట్టిన పథకం రైతు చేతిలోకి చేరుతున్న నిధులు”

రాష్ట్ర రవాణా, యువజనక్రీడా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**గాలివీడు నవంబర్ 19 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం లో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలను వివరించారు. మంత్రివర్యులు ప్రసంగించిన ముఖ్యాంశాలు రైతు మీద జగన్మోహన్ రెడ్డి మోసం కూటమి తీసుకు వస్తున్న నిజమైన భరోసా“గత ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం పేరుతో చేసిన హామీలు అన్నీ మోసపూరితమైనవే. ‘వైఎస్సార్ రైతు భరోసా’ పేరుతో హంగామా చేసి, రైతుల ఖాతాల్లోకి వెళ్లిన డబ్బులో ఎక్కువ భాగం కేంద్రం పంపింది. అయినా దాన్ని తమ పేరుతో క్రెడిట్ తీసుకుని రైతులను మోసం చేశారు” అని మంత్రి గారు అన్నారు. ఏడాదికి ?13,500 ఇస్తామని హామీ ఇచ్చి, మూడు దఫాల్లో కలిపి ?7,500 మాత్రమే చెల్లించారని పేర్కొన్నారు. అర్హులైన 64 లక్షల మందిలో, 45 లక్షల మందికి మాత్రమే పథకం వర్తింపజేయడం ద్వారా రైతులను ఇంకోసారి నష్టపరిచారని విమర్శించారు.

**రైతును నమ్మకంగా నిలబెట్టే పథకం అన్నదాత సుఖీభవ**

“రైతు కోసం నిజంగా పనిచేసే పథకం ఏదైనా ఉందంటే అది చంద్రబాబు గారు ప్రారంభించిన ‘అన్నదాత సుఖీభవ’ పథకమే. రైతు కుటుంబానికి సంవత్సరానికి ?20,000 పెట్టుబడి సాయం అందేలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి” అని మంత్రివర్యులు తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు అర్హులుగా గుర్తింపు. తొలి విడతగా ?3,174.43 కోట్లు రైతుల చేతుల్లోకి చేరడం. రాష్ట్రం ?14,000 కేంద్రం ?6,000 కలిపి ఏడాదికి ?20,000 సాయం. “ఆగస్టు 2న మొదటి విడతగా కేంద్ర వాటా ?2000 ం రాష్ట్ర వాటా ?5000 = ?7000 రైతుల ఖాతాల్లోకి జమ అయ్యాయి” అని వివరించారు. రైతుకు తక్షణ న్యాయం ఫిర్యాదుల పరిష్కారం “అన్నదాత సుఖీభవ అమలులో ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ మాడ్యూల్ ఏర్పాటు చేశాం.” ఆగస్టు 3 నుంచి 20 వరకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, 36,722 మంది కొత్త రైతులను అర్హులుగా గుర్తించామని చెప్పారు. యాక్టివేషన్ సమస్యలు ఉన్న వారిని విడిచిపెట్టకుండా పునః చేర్పు చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా 47,161 మంది రైతులకు రూ.5,000 చొప్పున జమ చేసి ?23.58 కోట్లు విడుదల చేశామని చెప్పారు.

రైతు యజ్ఞం రెండో విడత నిధుల విడుదల “రైతే దైవం రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం” అని మంత్రి గారు పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీన అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా వైయస్సార్ జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంనుంచి కార్యక్రమం ప్రారంభించనున్నారు. కేంద్రం ?2000 ం రాష్ట్రం ?5000 = ?7000 రైతు ఖాతాల్లో రెండో విడతగా జమ. రెండు విడతల్లో కలిపి ?6309.44 కోట్లు నేరుగా రైతులకు చేరనున్నాయి. “ఇది కూటమి ప్రభుత్వానికి రైతుపై ఉన్న నిస్వార్థ నిబద్ధతకు ప్రతీక” అని మంత్రి గారు పేర్కొన్నారు. లోపాల సవరణ వారసులకు న్యాయం చనిపోయిన అర్హులైన రైతుల వారసులకు డెత్ మ్యూటేషన్ పూర్తి చేసి పథకం వర్తింపజేయాలని ఆదేశాలు. లో గా ఉన్న ఖాతాలు వెంటనే యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖకు సూచనలు.“అర్హత ఉన్న ఒక్క రైతు కూడా నష్టపోకూడదు ఇది కూటమి ప్రభుత్వ సంకల్పం” అని మంత్రి గారు స్పష్టం చేశారు.“ఈ ప్రభుత్వం ఓట్ల కోసం కాదు రైతు జీవిత సౌభాగ్యం కోసం పని చేస్తుంది. రైతును గౌరవించే పథకాలు, రైతు చేతిలో నేరుగా డబ్బు పడే విధానంఇవి మా ప్రభుత్వ ధ్యేయం” అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతు సంఘం పంట నష్టపోయిన రైతులందరినీ కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

**కర్నూలు ప్రతినిధి నవంబర్ 19 ( ప్రజాజ్యోతి న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగినటువంటి రాష్ట్ర రైతు సంఘం కంసల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు మరియు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి సమావేశంలో ప్రశ్నకి అన్నమయ్య జిల్లాలో జరిగినటువంటి సమస్యలన్నీ రాష్ట్ర కమిటీకి తెలియజేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉండబడిన సమస్యలు ఒక వైపున టమోటా రైతులు మరొకవైపున బొప్పాయి రైతులు మరియు మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయి ఉన్నారు ఈ రైతులకు న్యాయం చేసే విధంగా మనము రైతు సమంగా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలు అందరం కూడా ఒక కార్యచరణ తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాటాలు చేసి రైతులు నష్టపోయిన నష్టపరిహారాన్ని రైతుకు అందే విధంగా మనము చేయాల్సిన కార్యక్రమాలు మరియు ఉన్నాయని నష్టపోయిన రైతుకు నష్టపరిహారం కట్టించి ఇన్సూరెన్స్ గాని ఇంపోర్ట్ సబ్సిడీ గాని రైతుకు సంబంధించిన బడిన విత్తనాలు 90%తో సబ్సిడీ మంజూరు చేసి రైతులకు చేరే విధంగా పోరాటాలు చేయాలని అదేవిధంగా రైతులు క్రాప్ లోన్లు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేసి రైతులకు మరి వెంటనే మనం మంజూరు చేసి రైతులను కాపాడే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందని ఆయన తెలియజేస్తూ ప్రభుత్వానికి ఒకటే విన్నపం తెలియజేస్తున్నాం రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందని మరి ఒకసారి రాష్ట్ర కమిటీకి తెలియజేయడం జరిగింది.




# అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు





**కర్నూలు ప్రతినిధి నవంబర్ 19 ( ప్రజాజ్యోతి న్యూస్ )**ఓర్వకల్లు మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నేడు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత నిధులు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతుల ఖాతాల్లోకి రెండో విడత నిధులు విడుదల చేశారు ఈ కార్యక్రమం లో టీటీడీ బోర్డు మెంబర్,టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, రామాంజనేయులు, మండల తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ నాగ అనసూయ, ఏడీఏ రాజశేఖర్,ఏడిఏ డిఆర్సి వేదమని,వ్యవసాయ శాఖ అధికారులు మధుమతి, విష్ణువర్ధన్ రెడ్డి,పవన్,జయ ప్రతాప్ రెడ్డి,రాష్ట కార్పొరేషన్ డైరెక్టర్ లు నాగముని,వద్దు లక్ష్మీ దేవి, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత,ఓర్వకల్లు మండలం టీడీపీ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,పాణ్యం మండల అధ్యక్షుడు గనపం జయరామి రెడ్డి,గడివేముల మండలం అధ్యక్షుడు పంట దిలీప్ కుమార్ రెడ్డి,కర్నూలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి,నియోజకవర్గం సొసైటీ చైర్మన్ లు నాగేశ్వర రెడ్డి,సుధాకర్ రెడ్డి, సుధాకరయ్యా ,ఉలిందకొండ ఈవీ రమణ,పర్ల శేఖర్, దేశం సత్యం రెడ్డి,నరేంద్ర రెడ్డి,ఆలమూరు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నార్ల మోహన్ రెడ్డి,ఓర్వకల్లు మండల నాయకులు గోవింద్ రెడ్డి,రామ భూపాల్ రెడ్డి,లక్ష్మీ కాంత రెడ్డి, యేసోబు ,ప్రభాకర్ యాదవ్,మరియు రైతులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన కొలిమి రామాంజనేయులు



**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి)** శ్రీసత్యసాయి జిల్లా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జయంతి సందర్భంగా పుట్టపర్తి కి విచ్చేసినటువంటి ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ ని పుట్టపర్తి ఎయిర్పోర్ట్. లో కలవడం చాలా సంతోషంగా ఉందని బిజెపి అనంతపురం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు అన్నారు.ప్రపంచం మేచ్చిన నాయకుడు మా అభిమాన నాయకుని చాలా దగ్గరగా కళ్ళ ముందు చూడడం మాకు సెకండ్ ఇస్తూ చిరునవ్వుతో మమ్మల్ని పలకరించడం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని పలకరించడం వీళ్ళ ముగ్గురిని కలవడం అన్నది ఒకకార్యకర్తకి ఇంతకంటే ఆనందం వేరొకటి ఉండదు. మన ఆరాధ్య దైవమైన నరేంద్ర మోడీ ని కలిసే అవకాశం కల్పిస్తూ సహకరించిన మాఅభిమా న నాయకులు నేషనల్ కౌన్సిలింగ్ మెంబర్ సోము గట్టు విష్ణువర్ధన్ రెడ్డి కి మరియు మరో మా అభిమాన నాయకులు రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులుకి రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి కి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కి కొలిమి రామాంజనే యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## వైఎస్.జగన్ ను కలిసిన గుంజ శ్రీనివాసు



**కొండపల్లి:( నవంబర్ 19ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు, జి. కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి, కొండపల్లి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు బుధవారం వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నే మైలవరం నియోజకవర్గంలో వైసీపీని మరింత బలోపేతం చేయాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీపై ప్రజల్లో మంచి స్పందన ఉందని చెప్పారు. అనంతరం జగన్ కు కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేశారు.

## రాణి ఝూన్సీ లక్ష్మీబాయి మరియు ఇందిరా గాంధీ జయంతులు



**రాయచోటి నవంబర్ 19 ప్రజా జ్యోతి** రాయచోటి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రాణి ఝూన్సీ లక్ష్మీబాయి మరియు మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతులను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సయిరాబానూ ప్రసంగిస్తూ, విద్యార్థులంతా ఝూన్సీ రాణి వంటి ధైర్యం, సాహసం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. అలాగే ఇందిరా గాంధీ లాగా దేశ సేవలో తపనతో ముందుకు సాగాలని ఉద్బోధించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీమతి రాజలక్ష్మి, రాణి లక్ష్మీబాయి జీవిత చరిత్ర, ఆమె ఆంగ్లేయులపై చేసిన వీరోచిత పోరాటం, దేశభక్తి గురించి విద్యార్థులకు వివరించారు. ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదంతో పేద ప్రజలకు ఇళ్ళను కట్టించారు మరియు బ్యాంకులను జాతీయకరణ చేశారన్న విషయాలను వివరించారు. ఉపాధ్యాయురాలు మధుమతి మాట్లాడుతూ, “ఎలా లక్ష్మీబాయి తన సైన్యానికి నాయకత్వం వహించిందో, అలాగే మీరందరూ కూడా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలి” అని విద్యార్థులను ప్రేరేపించారు. ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా ఈ జయంతుల మహోత్సవంలో పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు



**కర్నూలు ప్రతినిధి నవంబర్ 19 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం కార్తీక మాస వనభోజన మహోత్సవం నిర్వహించారు .కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హాజరై ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం మినిస్టీరియల్ సిబ్బందితో కలిసి ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేశారు. కార్తీక మాసంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శ్రేయస్కరమని,కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి. హుస్సేన్ పీరా,డిఐజి కార్యాలయం మేనేజర్ రత్నప్రకాష్, డిపిఓ ఎఓ విజయలక్ష్మీ,ఎపిఎస్పీ 2వ బెటాలియన్ ఎఓ దేవితో పాటు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు. బి

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొన్న...,ఎమ్మెల్యే వసంత,ఎంపీ కేశినేని చిన్ని





**జి.కొండూరు/మూలపాడు:( నవంబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు, జి.కొండూరు)** :మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ. ..అన్నదాతలకు రూ.19.91 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని రెండో విడత జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే"ఎన్డీఏ సర్కారు ఒక పక్క అభివృద్ధి చేస్తూనే... పేదలు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. నేడు పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు రూ.7 వేలు రెండో విడతగా అందజేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ కింద మైలవరం నియోజకవర్గంలో రూ.15.12 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 30,241 మంది రైతులకు లబ్ధి కలుగుతుందని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ యోజన కింద మైలవరం నియోజకవర్గంలో రూ.4.79 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 23,933 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వం కంటే మన కూటమి ప్రభుత్వం అదనంగా సాయం అందజేస్తోందని, రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోంది. ధాన్యం విక్రయించిన సొమ్ము కూడా 24 గంటల లోపే చెల్లిస్తోందన్నారు.సూపర్ సిక్స్ హామీలైన స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం, దీపం కింద మూడు ఉచిత సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచిందని,అన్నదాత సుఖీభవ రెండో విడత కూడా ప్రభుత్వం అమలు చేసింది. దీనివల్ల రాష్ట్రంలో 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,135 కోట్ల లబ్ధి చేకూరుతుంది. రైతు సోదరుల తరపున ప్రధాని మోడీ కి, సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి కృతజ్ఞతలు ఎమ్మెల్యే వసంత తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పాటు యాంత్రీకరణపై దృష్టి పెట్టాలని, డ్రోన్ టెక్నాలజీని కూడా సద్వినియోగం చేసుకోవాలి.అలాగే పంటమార్పిడితో అత్యుత్తమ ఫలితాలు ఉంటాయి. రసాయనిక ఎరువులు తగ్గించాలని,సహజ పద్ధతిలో పంటలను సాగుచేయాలన్నారు. ఇందులో భాగస్వామ్యులైన రైతు సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. " అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి..





. ఎమ్మెల్యే వసంత!

**జి.కొండూరు /మైలవరం:( నవంబర్ 19 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు)**:ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం పట్టణంలో పి.ఎం.ఏ.జె.ఏ.వై నుంచి మంజూరైన 3 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ...ఏపీ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని, మరమ్మతులు, నూతన నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు ప్రభుత్వ చొరవతో ముందుకు సాగుతున్నాయన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, బాలికల విద్యకు రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు స్పష్టం చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎంఏజేఏ) పథకం కింద ఏపీకి కొత్తగా హాస్టళ్లను మంజూరు చేసిందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సంఖ్యను మరింత పెంచడమే కాక, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఒక్కో భవనాన్ని 3 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. తగు నాణ్యత ప్రమాణాలు పాటించి దృఢంగా భవనాన్ని నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత కాల వ్యవధిలో భవనాన్ని పూర్తి చేయాలన్నారు.అలాగే నూతన హాస్టళ్ల నిర్మాణం, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక అంశాలపై దృష్టి సారించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన జరుగుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న సేవలో మన మంచి కూటమి ప్రభుత్వం..

**(ప్రజా జ్యోతి):నవంబర్ 19** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2.0 రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేష్..రైతుల సంక్షేమానికి భారీ నిధులు: రెండు విడతల్లో ?6,310 కోట్లు రైతుల ఖాతాల్లో జమ..ఉదయగిరి నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా ?30.18 కోట్లు 45,275 మంది రైతులకు లబ్ధి.. కలిగిరి మండలం వెలగపాడు పంచాయతీలో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2.0 రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొని రైతులకు చెక్కులను విడుదల చేశారు. రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండు విడతల్లో కలిపి ?6,310 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ నిధులు రైతులకు పంట సాగుకు, వ్యవసాయ ఖర్చులకు గొప్ప స్థాయి ఆర్థిక బలం అందిస్తున్నాయి. ఉదయగిరి నియోజకవర్గానికి మాత్రమే రెండో విడతలో 45,275 మంది రైతులకు ?30.18 కోట్లు జమ చేయడం ద్వారా ప్రభుత్వం రైతుల పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటిచెప్పింది. అదేవిధంగా వ్యవసాయ పనులు నిరంతరంగా సాగేందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను కూడా విస్తృతంగా పంపిణీ చేసింది.అదేవిధంగా, ఉదయగిరి నియోజకవర్గ రైతులకు



మొత్తం 976 క్వింటాళ్ల విత్తనాలు, 1161 మెట్రిక్ టన్నుల ఎరువులు అందజేయడం జరిగింది. పంట విత్తే సమయానికే విత్తనాలు, పంట పెరిగే దశలోనే ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం రైతులపై ఉన్న నిజమైన శ్రద్ధను స్పష్టంగా వెల్లడిస్తోంది. రైతు అవసరాలన్నింటికీ అండగా నిలబడి, పంట ఉత్పత్తి నుండి ఆదాయ భద్రత వరకు ప్రతి దశలో సహాయం చేస్తూ, నిజమైన రైతు ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు కూటమి కుటుంబ సభ్యులు అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరులో పీఎం కిసాన్ 21వ విడత ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్** కృష్ణ విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఊటుకూరులో బుధవారం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధుల విడుదలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం మధ్యాహ్నం 1.30 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించారు. కోయంబత్తూరులో జరిగిన దేశవ్యాప్త కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించి, దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతల ఖాతాల్లోకి రూ.2,000 చొప్పున నేరుగా జమ చేశారు.కార్యక్రమ సమన్వయకర్త డా. కే. అంకయ్య కుమార్ మాట్లాడుతూ, ఈ పథకం 2019 ఫిబ్రవరి 2వ తేదీ నుంచి అమల్లోకి వచ్చి ప్రతి సంవత్సరం మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సహాయం రైతులకు అందిస్తున్నదన్నారు. దేశంలో 25 కోట్ల మంది రైతులు ప్రత్యక్ష వీక్షణలో పాల్గొనేలా కేంద్ర ప్రభుత్వం అధికారిక వేదికలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యవసాయ పరిశోధనా స్థానం ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త డా. జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పీఎం కిసాన్ పథకం రైతుల ఇన్పుట్ ఖర్చులను తగ్గించడంలో కీలక భూమిక వహిస్తోందన్నారు. విచక్షణారాహిత్యంగా ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల



భూసారం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని చెప్పారు. తమ కేంద్రం ద్వారా నాణ్యమైన జీవన ఎరువులను రైతులకు అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఆత్మ పదక సంచాలకులు డా. ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతూ, పీఎం కిసాన్ నిధులు రైతుల అవసరాల తీర్చడంలో ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. త్వరలో ప్రధాని దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ శిఖరాగ్ర సమావేశాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయంతో నేలలో సేంద్రియ కర్బనం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. కార్యక్రమంలో భాగంగా పలు శాస్త్రీయ ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. డా. వి. శిల్పకళ శనగ విత్తన శుద్ధిలో ట్రైకోడెర్మా జీవశిలీంధ్ర నాశినీ వినియోగంపై ప్రదర్శన. డా. ఎస్. మానస "భార్గవ్ మిశ్రమం" తయారీపై మార్గనిర్దేశనం. డా. శ్రీవల్లి సత్య చిరుధాన్యాల సాగు, విత్తనోత్పత్తి పద్ధతులపై అవగాహన.

## నవంబర్ 21న తాళ్లపూడి శ్రీపైడీ ఐటిఐలో జాబ్ మేళా

.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**తాళ్లపూడి,నవంబర్19,ప్రజాజ్యోతిజి** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండల పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో కొవ్వూరు నియోజక వర్గంలోని శ్రీ పైడీ ఐటిఐ ప్రాంగణంలో నవంబర్ 21 (శుక్రవారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్స్, ఎమ్.టి.బి. లిఫ్ట్స్, పాటిల్ గ్రూప్, క్వస్ కార్పొరేషన్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని వివిధ ఖాళీలకు




ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.10వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్హత కలిగిన, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 1940 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈనియామకాలకు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి తక్షణ నియామక అవకాశాలుకల్పించబడతాయని పేర్కొన్నారు.అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, రెజ్యూమే, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు.మరిన్ని వివరాలకు: 9533221189 అభ్యర్థులు ఈ నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు

## ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

- ఎంపీడీఓ సుబ్బారెడ్డి




**దువ్వూరు, నవంబర్ 19 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయం సభా భవనంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి అన్నారు.2026- 27 సంవత్సరం సంబంధించి పనుల గుర్తింపు ఈ నెలలో పూర్తి చేయాలన్నారు. ఇంకుడ గుంత,కంపోస్ట్ గుంతలు సంబంధించిన లబ్దిదారుల గుర్తింపు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ లక్ష్మీ నారాయణ, ఈసీ ఇందిరా ప్రియంక మరియు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## తండ్రి బాటలో...తనయుడు ఎమ్మెల్యే వసంత

నాడు వసంత నాగేశ్వరరావు ప్రారంభోత్సవం...నేడు ఎమ్మెల్యే వసంత శంకుస్థాపన...

**జి. కొండూరు/మైలవరం:( నవంబర్ 19 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు, జి.కొండూరు)**:మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్,తండ్రి వసంత నాగేశ్వరావు అభివృద్ధిలో తమకు తామే సాటి అని తండ్రీకొడుకులు నిరూపించుకున్నారు.ఈ అరుదైన ఘటనకు మైలవరం వేదికగా నిలిచింది. వివరాలు... ప్రకారం మైలవరంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నిర్మాణాన్ని అప్పటి హోమ్ శాఖ మంత్రి వర్యులుగా ఉన్న వసంత నాగేశ్వరరావు ది 13.12.1986న ప్రారంభించారు. నేడు అదే భవనానికి మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు కుమారులు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు 19.11.2025న శంకుస్థాపన గావించారు. ఈ బాలికల వసతి సముదాయంలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఎంతో మంది పేద విద్యార్థినులు ఆశ్రయం పొంది విద్యను అభ్యసించారు. ఎంతో మంది పేద బాలికల ఉజ్వల భవితను తీర్చిదిద్దడానికి వేదికగా ఈ భవనం నిలిచింది. ఇప్పుడు 39 ఏళ్ల తర్వాత అదేచోట రూ.3 కోట్లను మంజూరు చేయించి మళ్ళీ మెరుగైన వసతులతో భవనాన్ని నిర్మించడానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సంకల్పించారు.అలాగే దీనితో విద్యార్థినుల తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. థాంక్యూ ఎమ్మెల్యే సర్ అంటూ విద్యార్థినులు వారి అభిమానాన్ని చాటుకున్నారు.





## వాల్మీకి ( బోయ) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్తిక వన భోజన కార్యక్రమం....



**కర్నూలు ప్రతినిధి నవంబరు 19 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కర్నూల్ నగరం వెంకయ్య పల్లి శ్రీనివాస గార్డెన్ నందు వాల్మీకి ( బోయ) సంఘం ఆధ్వర్యంలో కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కప్పట్రాళ్ల బొజ్జమ్మ, డీఎస్పీ వెంకట్రామయ్య, సత్రం రామకృష్ణుడు, క్రాంతి నాయుడు, బేతం కృష్ణుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి వచ్చిన వాల్మికులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మా వాల్మీకులంతా ఐక్యంగా ఉండటం వలననే ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా జరుపుచున్నాము. ఈ కార్యక్రమంనకు జిల్లా నలుమూలల నుండి మా కులస్తులంతా హాజరవుతున్నారు రాబోయే కాలంలో పెద్ద కార్యక్రమాలను చేపట్టబోతున్నాం. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని వారు కోరారు టిడిపి ప్రభుత్వమే వాల్మీకుల్ని ఎస్టి జాబితాలోకి చేరుస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు కార్యక్రమంలో తలారి అంజి, శ్రీనివాసులు, తలారి కృష్ణ నాయుడు, ఆర్ బి కృష్ణ, మద్దూరి శివశంకర్, నల్లబోతుల వీరమ్మ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారు

# గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి వహించాలి

- ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉండాలి
- ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు
- క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమం



**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్ :** పరిశుభ్రమమే గ్రామాలే ద్యేయంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం పై వివిధ గ్రామాల సర్పంచులు , ఉప సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం అనేది గ్రామాల్లో పరిశుభ్రతను , పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమమని తెలిపారు.గ్రామాలలో వ్యర్థాల నిర్వహణ చేపట్టి గ్రామాల పరిశుభ్రతకు కృషి చేయాలన్నారు. చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందించే పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఇండ్లలో చెత్తను రోడ్లపై వేయకుండా ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం, సర్పంచులు , ఉప సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు కూటమి ప్రభుత్వంలో పెద్దపీట



**నవంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి శంఖుస్థాపన. అగ్ని ప్రమాదాలే కాదు, ప్రకృతి వైపరీత్యాల లాంటి అత్యవసర సమయాల్లోనూ ఫైర్ సిబ్బంది చాలా అవసరం. ఫైర్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు. అగ్నిమాపక కేంద్ర నిర్మాణం బుచ్చి పట్టణ వాసుల 12 ఏళ్ళ కల. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న ఏకైక లక్ష్యంతో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిర్మిస్తున్న అగ్నిమాపక కేంద్రానికి ఆమె శంఖుస్థాపన చేశారు. బుచ్చి పట్టణ వాసులకు చిరకాల స్వప్నంగా వున్న ఫైర్ స్టేషన్ నిర్మాణానికి నిధులు సాధించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిని స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. శంఖుస్థాపన కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో దురదృష్టవశాత్తు ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే నెల్లూరు నుంచి ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయేదన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో అగ్నిమాపక కేంద్రం నిర్మించడంతో కోవూరు నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రజల ప్రాణ, ఆస్థి భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేవలం అగ్ని ప్రమాదాలకే కాకుండా వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల లాంటి అత్యవసర సమయాల్లో ఫైర్ సిబ్బంది సేవలు చాలా అవసరమన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు. ప్రజల అవసరాలు గుర్తించి సదుపాయాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇటీవలే గ్రేడ్ - 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన బుచ్చి పట్టణానికి పూర్తి స్థాయిలో వసతులు సమకూర్చే కృషిలో భాగంగానే ఫైర్ స్టేషన్ నిర్మిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఫైర్ స్టేషన్ అధికారి వాకా శ్రీనివాసులు రెడ్డి, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లతో పాటు టిడిపి రూరల్ మరియు అర్బన్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి మండల గౌరవ అధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఎంవి శేషయ్య, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, బిజెపి, జనసేన నాయకులతో పాటు బుచ్చిరెడ్డి పాళెం టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటి కన్వీనర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులోదేశంలోనే నెంబర్ 1గా ఏపీ





**నవంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంతో రైతుల ఖాతాల్లోకి రూ.3135 కోట్లు వైసీపీ హయాంలో మూడు విడతల్లో రూ.13,500 ఇస్తే, కూటమి పాలనలో రెండు విడతల్లోనే రూ.14 వేలు అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి కడుపు మంటతో రగిలిపోతున్న వైసీపీ నేతలు తోటపల్లిగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడతలో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు రైతులకు అందిస్తున్నాయి. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 28 వేల మంది రైతులు 19 కోట్ల 57 వేలు అందుకోబోతున్నారు. ఈ పథకం ద్వారా మా రైతులు ఏడాదికి రూ.58.71 కోట్లు పొందుతున్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ రోజు 3135 కోట్లు ఈ పథకం ద్వారా రైతులు అందుతున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి రూ.13500 ఇస్తే, మా కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు ఇస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు వాయిదాల్లో రూ.13,500 ఇవ్వగా, మేము రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇచ్చేశాం. మరో రూ.6 వేలు మూడో విడతలో అందించబోతున్నాం. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు నోరు పారేసుకుంటున్నారు. ఆ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా వెలగబెట్టిన పెద్దమనిషికి రైతులకు మంచి చేయడం తెలియదు. సొంత ఇంటికి వ్యవసాయం చేసుకోవడమే తెలుసు. పనీపాట లేకుండా ఒక రోజు నన్ను, నా కొడుకుని, మరో రోజు చంద్రబాబు నాయుడిని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు. అప్పుడేమో అధికారాన్ని అడ్డుగా పెట్టుకుని అడ్డంగా దోచేశాడు .ఇప్పుడు తిన్నది అరగక నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే మా ప్రభుత్వ హయాంలో రూ.234 కోట్లు గతంలో కంటే ఎక్కువగా రైతులకు ఇవ్వబోతున్నాం.నాలుగేళ్లకు కలిపి రాష్ట్రంలో 12 వేల 88 కోట్లు ఎక్కువగా అందిస్తాం. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మొదటి స్థానంతో ఆంధ్రప్రదేశ్ రికార్డులు సృష్టిస్తోంది. వృద్ధులు, వితంతవులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తూ జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తోంది. మిగిలిన రాష్ట్రాల్లో చూస్తే తెలంగాణలో రూ.2,016, కర్ణాటకలో రూ.600, తమిళనాడులో రూ.1000 మాత్రమే పింఛన్ గా ఇస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కోసం ఏపీ ఏటా 33 వేల కోట్లు ఖర్చుపెడుతుంటే, ఆ తర్వాత 8 వేల కోట్లతో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. తల్లికి వందనం పథకాన్ని వైసీపీ ప్రభుత్వంలో ఒక్క బిడ్డకే పరిమితం చేస్తే, మా కూటమి ప్రభుత్వంలో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నాం. ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందుతున్నారు. రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలు, రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది. ప్రజలకు ఇంత మంచి జరుగుతుంటే సాక్షిలో అన్నీ వక్రీకరించే కథనాలే వైసీపీ నేతల నోటి వెంట పచ్చి అబద్ధాలే కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

## దుకాణాలు నిర్మించాక మాకే ఇవ్వాలి

**తాసిల్దార్ సలీమాకు అర్జీ అందించినసూర్యలంక తీరం దుకాణదారులు**



**బాపట్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక బీచ్ తీరం వద్ద దశాబ్దాలుగా చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కొత్త నిర్మాణాల కారణంగా విజ్ఞప్తులు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అడవి పంచాయతీ సిబ్బంది ఇటీవల జారీ చేసిన ఖాళీ చెయ్యాలన్న నోటీసుల నేపథ్యంలో బుధవారం 50 మంది దుకాణదారులు బాపట్ల మండల తహసిల్దార్ శ్రీమతి సలీమా ని కలిసి తమ అర్జీ సమర్పించారు.దుకాణాల తొలగింపు నిర్ణయంతో తమ కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, అభివృద్ధి పనులకు అడ్డంకిగా నిలబడే ఉద్దేశ్యం ఏమీ లేదని, అయితే నిర్మాణాలు పూర్తయ్యాక అదే స్థలంలో మళ్లీ దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారు కోరుకున్నారు. అర్జీ స్వీకరించిన ఎమ్మార్వో సలీమా సానుకూలంగా స్పందిస్తూ, మీ సమస్యను ఆర్డీఓ ద్వారా కలెక్టరుకు తెలియజేస్తాను. దుకాణదారుల హక్కులు, జీవనోపాధి దెబ్బతినకుండా మీకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. తహసిల్దార్ స్పందనపై దుకాణదారులు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వం తమ సమస్యలను అర్థం చేసుకొని సహాయక నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## సబ్సిడీతో రైతులకు పశువుల దాన పంపిణీ.



**రుద్రవరం నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** సబ్సిడీతో రైతులకు పశువుల దాన పంపిణీ చేసినట్లు రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల ఇన్చార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని చిత్రేని పల్లె గ్రామంలో 40 బస్తాల పశువుల దానను 50% సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు పశు వైద్యాధికారి డాక్టర్ నాగ ప్రసన్న, ఏ హెచ్ ఏ శ్రీవాణి, గోపాలమిత్ర హుస్సేన్, నాయకులు ప్రసాద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిపిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాకసముద్రం శ్రీదేవి



**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** భగవాన్ పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి సందర్భంగా పుట్టపర్తికి విచ్చేసిన మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నందు కలిసిన అనంతపురం జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి.

## రుద్రవరంలో క్లీన్ గ్రీన్ పై శిక్షణ.



**రుద్రవరం నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** థీమ్-5 అంశంలో భాగంగా 'పరిశుభ్రత మరియు పచ్చదనం' కార్యక్రమంపై ఎంపీడీఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రుద్రవరం మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. 'క్లీన్ గ్రీన్' కార్యక్రమాన్ని గ్రామాల్లో పకడ్బందీగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్ గా ఎం. షాహి నూరు మరియు ఏ. పాములేటి లు హాజరై, శిక్షణ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి గ్రామం పరిశుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి అలాగే ఎస్పి



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెండ్లిమర్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ , వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెండ్లిమర్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ , వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ స్వయంగా భద్రతా చర్యలను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్, రచ్చబండ ప్రజా వేదిక, పార్కింగ్, తదితర ప్రదేశాలను వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కలియదిరిగి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

## నెల్లూరు నగర కమిషనర్ తో కార్పొరేటర్ల సమావేశం.



**నవంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** గౌరవ మంత్రివర్యులు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారి సారథ్యంలో నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలలు తదితర అంశాలపై నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందనను పలువురు కార్పొరేటర్లు కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న ఇబ్బందులు, బీపీఎస్(బిల్డింగ్ ప్లానింగ్ స్కీం) అమలు, కుక్కల బెడద తదిర సమస్యలలను కార్పొరేటర్లు చర్చించారు. ముఖ్యంగా నగర అభివృద్ధి ధ్యేయంగా గౌరవ మంత్రివర్యులు నారాయణ గారు సాధిస్తున్న ప్రత్యేక నిధులు, చేపడుతున్న కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, పి రామకృష్ణ, గణేశ వెంకటేశ్వర్ రెడ్డి,వందవాసి రంగా, సఫియా ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరును అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనుల వేగం పెంచినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.




**ఆత్మకూరు, నవంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** బుధవారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో మంత్రి పర్యటించారు. అధునాతన హంగులతో నిర్మించనున్న మినీ బైపాస్ రోడ్ పనులను స్వయంగా పరిశీలించారు. ఆత్మకూరు కు పూర్వ వైభవం కోసం, యువత కలలను సాకారం చేసే దిశగా నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణాన్నీ అధికారులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. మున్సిపల్ డ్రింకింగ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. కాలంగా పెండింగ్లో ఉన్న స్పోర్ట్స్ స్టేడియం పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు మంత్రి చెప్పారు. ఆంజనేయ స్వామి గుడి వద్ద మినీ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు కూడా వేగంగా జరుగుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను సమీకరించి అభివృద్ధి పనులను పట్టా లెక్కిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి ఆనం**

ప్రజా విజ్ఞప్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారాంత ప్రజా అభ్యర్ధనల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి, వారికి సంబంధించిన సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా అభ్యర్ధనల పరిష్కార పద్ధతి మా పరిపాలనకు మూలస్తంభమని, ప్రతి వినతిని అధికారులు అత్యంత గౌరవంగా, బాధ్యతగా తీసుకుని పరిష్కరించేలా, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిజమైన లబ్దిదారులకు ఆలస్యం లేకుండా చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కె యస్ యన్, కె వి యన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.



**పాలకొల్లు నవంబర్ 19 ప్రజా జ్యోతి రిపోర్టర్ రామం. నవంబర్ 19.** పాలకొల్లు నియోజకవర్గం లోని వేడంగి వేడంగి పాలెం గ్రామాలలోని పాఠశాలల విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న వేడంగి లోని కొట్టి సూర్యనారాయణ,కొట్టి వెంకట నర్సమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని వేడంగి పాలెం మండల పరిషత్ ఎస్ డబ్ల్యు ప్రాథమిక పాఠశాల ఎస్ ఎస్ సి చైర్మన్ కోటి వెంకటేశ్వరరావు అన్నారు బాలల దినోత్స వాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు కొట్టి సూర్యనారాయణ కొట్టి వెంకట నర్సమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారణాసి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు చోడవరపు సుబ్రహ్మణ్యం కబడ్డీ, మ్యూజికల్ చైర్స్, దారుణ శక్తి అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బుధవారం ట్రస్ట్ చైర్మన్ కొట్టి భాస్కరరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులను ప్రోత్సహించడానికి వివిధ అంశాలపై పోటీలను నిర్వహిస్తూ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతున్నదన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తగిన కృషి చేయాలని ఆయన సూచించారు. యస్ ఎమ్ సి వైస్ చైర్మన్ గూట్ల రామతులసి స్థానిక పెద్దలు ఊసల రాజు బూసి కుమారి గునుపూడి రమాదేవి మాండ్రు కిరణ్ తురుగోప నీలిమ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేర యువ భారత్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

**ముఖ్య అతిధులుగా జిల్లా యువజన అధికారి, సెట్నెల్ సిఈఓ**






**బిట్రగుంట, నవంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** క్వామీ ఏక్తా దివస్ (జాతీయ సమైక్యతా దినోత్సవం) ను మేర యువ భారత్ ఆధ్వర్యంలో జడ్పీ హై స్కూల్ బిట్రగుంట మరియు ఏపీ ఏం ఎస్ వీరపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, సెట్నెల్ సి ఈ ఓ నాగేశ్వరరావు, జడ్పీ స్కూల్ ప్రిన్సిపల్ గంగాధర్,ఏపీ ఏం ఎస్ ప్రిన్సిపల్ పి శ్రీనివాసులు,ఎన్జిఓ ప్రతినిధి శైలజ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ "కౌమీ ఏక్తా దివస్ భారతదేశ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 19న నిర్వహించబడుతుంది. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం దేశవ్యాప్తంగా ఐక్యత, సామాజిక సామరస్యాన్ని, భావసమగ్రతను బలోపేతం చేయడం. భారతదేశం వంటి భిన్నత్వంతో కూడిన దేశంలో పరస్పర గౌరవం, సహనం, ఏకత్వం తప్పనిసరి విలువలు" అని చెప్పారు. యువత పాత్రపై మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు "యువత దేశ నిర్మాణంలో కీలక శక్తి. సమాజంలో శాంతి, సహకారం, ఐక్యత వంటి విలువలను నిలబెట్టేది యువతే. మేర యువ భారత్ కార్యక్రమాలు యువతలో జాతీయతాభావం, నాయకత్వం, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. యువత సరైన దిశలో నడిస్తే దేశ అభివృద్ధి వేగం మరింత పెరుగుతుంది" అని హైలైట్ చేశారు. సెట్నెల్ సి ఈ ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ "భారతదేశం యొక్క బలం దాని వైవిధ్యం. ఈ వైవిధ్యాన్ని ఏకత్వంగా మార్చే శక్తి ప్రజలలో ఉన్న సమైక్యత. చిన్న వయసులోనే విద్యార్థుల్లో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. జడ్పీ హై స్కూల్ బిట్రగుంట మరియు ఏపీ ఎంఎస్ వీరపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ ఐక్యత ప్రమాణం స్వీకరించారు.

## చోళసముద్రం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నీ ఎంపిక చేసిన కుదురు ఎంపీపీ మండల కన్వీనర్ వైసీపీ మండల నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండనియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర మెంబెర్ శ్రీ వై విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు కూడేరు మండలం చోళసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలో మాజీ సర్పంచ్ సుద్దల గంగాధర్ అధ్యక్షతన మెడికల్ కాలేజీ ప్రవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిలుగా మండల ఎంపీపీ యం నారాయణ రెడ్డి పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి జోనల్ ఇంచార్జి కలగల్ల సి భాస్కర్ రెడ్డి ముద్దలాపురం ధనుంజయ యూత్ కన్వీనర్ కేశన్న మరియు మాజీ మండల కన్వీనర్ కురుబ రామచంద్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వడ్డే గంగాధర్ కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి హాజరు అయినారు నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మరియు పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది అందరి ఆమోదం తో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు : సుద్దల మహేష్ ప్రధాన కార్యదర్శిలు:జె శ్రీరాములు ఎస్ వంశీ సాకే వెంకటేష్ శివ రుద్ర కార్యదర్శులుజి జె ఎర్రిస్వామి గొల్ల ఎర్రిస్వామి పోబ్బుల శేఖర్ శ్రీనివాసులుజి కమిటీ సభ్యులు: యం ధనుంజయ బండి అజయ్ మధుజి వి సాయికిరణ్ వెంకటేష్ అనుబంధ విభాగం అధ్యక్షులు : రైతు విభాగం అధ్యక్షులు: సుధాకర్జి సెల్ అధ్యక్షులు: జె వన్నూరప్ప బీసీ సెల్ అధ్యక్షులు: గురుస్వామిజి సోషల్ మీడియా: అధ్యక్షులు విష్ణు విద్యార్ధి విభాగం అధ్యక్షులు: రాకేష్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి వైస్సార్సీపీ నాయకులు సుద్దల గంగాధర్ శాంపురం దేవేంద్ర వాలెంటీర్స్ విభాగం అధ్యక్షులు ధనుంజయ అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు లిఉరవకొండ మాజీ వై విశ్వేశ్వరరెడ్డి కి మరియు యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు ఈకార్యక్రమంలో చోళసముద్రం వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం నందు కౌన్సిల్ సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పేరుతో మాట్లాడే ఓపిక కూడా లేని కొంతమంది కౌన్సిల్ సభ్యులకు కాకుండా ప్రజల కోసం పనిచేసే వారికే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన వెంటనే 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించామని త్వరలోనే తమ చేతిలో మీదుగా ప్రజలతో కలిసి ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. శోభ కాలనీ, విశ్వరూప నగర్, మంగల కాలనీ గాయత్రి గుడి కాలనీలలో సిసి రోడ్లను వేస్తున్నట్లు అలాగే ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం ప్రభుత్వంలో ఉన్నా లేకపోయినా ప్రజల కోసం తన కృషి ఆగదని, ముస్లింల సోదరుల కోసం షాది ఖానా, ఈదుగా వద్ద సిసి రోడ్లు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో మరో ముందడుగు

**- కాంగ్రెస్ ఇన్చార్జ్ ఇర్ఫాన్**



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు పట్టణంలోని 13వ వార్డు శ్రీరాముల పేటలో ప్రధాన కాలువకు వెళ్లే అప్రోచ్ కాలువలో వ్యర్థాలు సక్రమంగా తొలగిం చకపోవడంతో కాలువ దెబ్బతింది. దీంతో మురికినీరు రోడ్డుమీదికి చేరి వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన మురికినీరు దుర్వాసనతో పాటు వాహనాలు జారిపడే ప్రమాదం కూడా పెరిగింది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాష వెంటనే స్పందించారు. గతంలో మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతంలో చేపట్టిన పనులు మధ్యలో నిలిచిపోవడం వల్లే సమస్య మళ్లీ తీవ్రరూపం దాల్చిందని ఆయన పేర్కొన్నారు. నిన్నటి రోజున మున్సిపల్ కమిషనర్తో పాటు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అప్రోచ్ కాలువ మరమ్మత్తు పనులను తక్షణమే ప్రారంభించాలని ఇర్ఫాన్ భాష విజ్ఞప్తి చేశారు. ఈరోజు ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించిన ఆయన సూచనలపై కమిషనర్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది మరమ్మత్తు పనులను పునఃప్రారంభించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో మరో ముందడుగు వేస్తూ, మురికినీటి నిల్వ తొలగింపు మరియు కాలువ మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నాయి. త్వరలో సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్న నమ్మకం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. పేద ప్రజలు మరియు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఇర్ఫాన్ భాష తెలిపారు.

## యుద్ధభూమిలో మహిళాశక్తిని చాటిన తేజోమూర్తి వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి




**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం లో ఈరోజు ఉదయం సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ బాల్యంలో మణికర్ణికగా పిలువబడిన ఝాన్సీ లక్ష్మీబాయికి బాల్యంలోనే ఝాన్సీ రాజైన గంగాధర రావుతో వివాహమైంది. అనతి కాలంలోనే భర్త మరణించాడు. సంతానం లేని కారణంగా రాజ్యసంక్రమణ సిద్ధాంతం పేరుతో ఆమె రాజ్యాన్ని ఆక్రమించాలని చూస్తున్న ఆంగ్లేయులపై ఎదురుతిరిగింది. దత్తపుత్రని తన వెనుక కట్టుకొని బ్రిటిష్ సేనలతో యుద్ధం చేసిన వీరనారి 1857 సిపాయిల తిరుగుబాటు లో కీలక పాత్ర పోషించిన ఝాన్సీ ఆంగ్లేయులతో పోరాడుతూ గ్వాలియర్ కోటలో వీరమరణం పొందారన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో అవార్డీ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.యల్.వి. రమణయ్య, భజరంగ్ దళ్ భాస్కర్ రెడ్డి, షేక్షావల్లి తదితరులు పాల్గొన్నారు.

# “భారతీయ నాగరికత యొక్క కేంద్ర విలువ సేవే”





ప్రధాన మంత్రి
“సేవో పరమో ధర్మః” భారత నాగరికతను శతాబ్దాలుగా నిలబెట్టిన మూల సూత్రం: ప్రధాన మంత్రి
“సేవను మానవ జీవిత హృదయంలో ఉంచినవారు సత్యసాయి బాబా” ప్రధాన మంత్రి
“ఆధ్యాత్మికతను మానవ సేవకు పునాది చేసిన మహానుభావుడు సత్యసాయి బాబా” ప్రధాన మంత్రి
“వోకల్ ఫర్ లోకల్‌ను మరింత బలపర్చాలని మనం సంకల్పిద్దాంబీ విక్సిత్ భారత్‌కు స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడాలి” ప్రధాన మంత్రి

**అనంతపురం: 19 నవంబర్(ప్రజాజ్యోతి ప్రతినిధి)** భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు నేడు ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మ శతాబ్ది మహోత్సవాలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రారంభంలో “సాయిరామ్” అంటూ తన మాటలు మొదలుపెట్టిన ఆయన, పుట్టపర్తి పవిత్ర భూమిలో ఉండటం తనకు ఆధ్యాత్మిక, భావోద్వేగ అనుభూతి అని భావోద్వేగంగా తెలిపారు. కొద్దిసేపటి క్రితం భగవాన్ బాబా మహాసమాధి వద్ద పుష్పాంజలి సమర్పించే అవకాశం లభించడం తనకు మహాదైవిక అనుభవంగా పేర్కొన్నారు.
ప్రధాన మంత్రి మాట్లాడుతూ…“సత్యసాయి బాబా శతజయంతి ఈ తరానికి ఒక వేడుక మాత్రమే కాదు ఒక దైవ ఆశీర్వాదం. ఆయన భౌతికంగా మనతో లేరన్న విషయం నిజమే కానీ ఆయన ప్రేమ, ఆయన బోధనలు, ఆయన సేవాస్ఫూర్తి నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని నడిపిస్తున్నాయి.” ప్రపంచంలోని 140కు పైగా దేశాల్లో లక్షలాదిమంది సత్యసాయి బాబా బోధనల ప్రకారం జీవన దిశను మార్చుకుని ముందుకు సాగుతున్నారని ఆయన గుర్తుచేశారు. “వసుధైవ కుటుంబకం” జీవించిన ప్రత్యక్ష రూపం సత్యసాయి బాబా సత్యసాయి బాబా జీవితం వసుధైవ కుటుంబకం భావానికి నిలువెత్తు ఉదాహరణ అని ప్రధాన మంత్రి అన్నారు. అందుకే ఈ శతజయంతి సంవత్సరం ప్రపంచ ప్రేమ, శాంతి, సేవల పర్వదినంగా మారిందని పేర్కొన్నారు. శతజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం రు.100 జ్ఞాపిక నాణెం మరియు పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం తమ ప్రభుత్వానికి ఒక గౌరవంగా పేర్కొన్నారు.

### భారతీయ నాగరికతకు సేవే మూల సూత్రం: ప్రధాన మంత్రి

“భారతీయ నాగరికత యొక్క కేంద్ర విలువ సేవ. భక్తి, జ్ఞాన, కర్మ ఏ మార్గంలో నడిచినా చివరకు చేరేది సేవలోకే. సేవో పరమో ధర్మః ఽ అదే భారతీయ సంస్కృతి శతాబ్దాల మార్పుల మధ్య నిలిచిన బలమైన పునాది.” సత్యసాయి బాబా సేవను మానవ జీవిత హృదయంలో ఉంచిన మహనీయుడు అని పేర్కొన్నారు. అందర్నీ ప్రేమించు అందరని బ్రతికించు అనే బాబా మాటలు ప్రేమను సేవగా మార్చే ఆధ్యాత్మిక సందేశం అని ఆయన అన్నారు. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో బాబా సంస్థలు చేసిన సేవలు ఆధ్యాత్మికతసేవ అన్నవి వేర్వేరు కాదని నిరూపించాయని పేర్కొన్నారు.

### సత్యసాయి బాబా బోధనలుగ్రంథాల్లో మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో కూడా

ప్రధాన మంత్రి గారు చెప్పారు “బాబా బోధనలు పుస్తకాలలో గానీ, ఆశ్రమ గోడలలో గానీ మరుగునపడలేదు. పట్టణాల నుంచి గిరిజన ప్రాంతాల దాకా ఆయన విద్య, ఆరోగ్య, సేవా కార్యక్రమాలు కోట్ల మందిని స్పృశిస్తున్నాయి.” “మానవ సేవే మాధవ సేవ” సత్యసాయి భక్తుల అత్యున్నత ఆచరణ సిద్ధాంతమని పేర్కొన్నారు.

### సేవ స్ఫూర్తిగుజరాత్ భూకంపం ఉదాహరణ

గుజరాత్ భూకంప సమయంలో సత్యసాయి సేవాదళ్ అప్రతిహత సేవలు అందించడం ప్రత్యేకంగా గుర్తుచేశారు.

### సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఽ

ప్రధాన మంత్రి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న మహత్తర సేవా కార్యక్రమాలను ప్రశంసించారు: రాయలసీమకు తాగునీరు అందించేందుకు 3,000 కి.మీ పైప్‌లైన్ వేసిన విషయం ఒడిశాలో వరద బాధితులకు 1,000 ఇండ్లు నిర్మాణం బిల్లింగ్ కౌంటర్ లేని ఆసుపత్రులు ఽ పూర్తిగా ఉచిత వైద్యం 20,000 సుకన్య సమృద్ధి యోజన ఖాతాల ప్రారంభం దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 4 కోట్లు ఖాతాలు, ?3.25 లక్షల కోట్లు జమ చేయబడినట్లుగా వివరించారు.

### గోదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో 100 ఆవులను పేద రైతులకు దానం చేసే కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. భారత సంప్రదాయంలో ఆవు జీవన, సంపద, దయకు చిహ్నమని చెప్పారు. గిర్ గోవు సంరక్షణలో వరణాసి, బ్రెజిల్, రువాండా దేశాల్లో జరిగిన ముందడుగులను కూడా ప్రధాన మంత్రి వివరించారు.

### వోకల్ ఫర్ లోకల్ విక్సిత్ భారత్ కు మార్గదర్శక సూత్రం

దేశం ప్రస్తుతం “కర్తవ్య కాల్” లో ఉన్నదని, విక్సిత్ భారత్ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరం అని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ శతజయంతి సంవత్సరంలో ఒకల్ ఫర్ లోకల్ ” ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు.

### ప్రధాన మంత్రితో పాటు పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి శ్రీ కిన్నిగోల రాజమోహన్ నాయుడు కేంద్రమంత్రి శ్రీ జీ. కిషన్ రెడ్డి కేంద్రమంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

### పర్యటన నేపథ్యం

ప్రధాన మంత్రి పుట్టపర్తిలోని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధి వద్ద నివాళులు అర్పించారు. సత్యసాయి శతజయంతి సందర్భంలో జ్ఞాపిక నాణెం మరియు పోస్టల్ స్టాంపులు విడుదల చేశారు. ప్రపంచ ప్రేమ, శాంతి, సేవలకు మార్గదర్శకుడైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు ప్రధాన మంత్రి గారి సందేశం దేశాన్ని సేవ పథంలో మరింత శక్తివంతం చేసింది.అని అన్నారు

# పుట్టపర్తి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రికి ఘన స్వాగతం





ప్రశాంతి నిలయములో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సమాధి వద్ద ప్రధాని నివాళులు
సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వహించిన గోదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి

**అనంతపురం నవంబర్ 19:-(ప్రజాజ్యోతి ప్రతినిధి)** భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు నేడు ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తికి చేరుకున్నారు. “సాయిరాం” ధ్వనులతో మార్మోగిన ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రధాన మంత్రికి భక్తులు అత్యంత హృదయపూర్వక స్వాగతం పలికారు. ప్రధాన మంత్రి గారు ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ హాల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఓంకార హాల్ లో దర్శనం చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ… “ఈ పవిత్ర స్థలాల్లో ఉండడం అంటే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అపారమైన కరుణను, మానవాళి శ్రేయస్సు కోసం ఆయన జీవితాన్ని అంకితం చేసిన మహత్తును మరోసారి స్మరించుకోవడం. ఆయన నిస్వార్థ సేవ సందేశం ఈ దేశానికే కాక ప్రపంచం నలుమూల ఉన్న కోట్లాది మందిని నిరంతరం ప్రేరేపిస్తోంది.” అని పేర్కొన్నారు. తదుపరి కార్యక్రమంగా ప్రధాన మంత్రి గారు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వహించిన ‘గోదాన కార్యక్రమంలో’ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆవులను ఽ ముఖ్యంగా గిర్ ఆవులను ఽ అందజేశారు. జంతు సంక్షేమం కోసం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రధాన మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి గారు మంచి ఆకాంక్షలు తెలియజేస్తూ…“శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవామార్గాన్ని అనుసరిస్తూ, మనం సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం పనిచేయాలి” అన్నారు.

### ప్రధాన మంత్రి గారు తమ ఎక్స్ పోస్టుల్లో ఇలా పేర్కొన్నారు:

„“సాయిరాం నాదాల మధ్య పుట్టపర్తికి చేరుకున్నాను. భక్తుల నుంచి లభించిన ఈ స్నేహపూర్వక స్వాగతం హృదయాన్ని హత్తుకుంది.„”“ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ సత్యసాయి బాబా సమాధి వద్ద నివాళులు అర్పించి, ఓంకార హాల్ లో దర్శనం పొందాను. ఈ పవిత్ర స్థలాలు ఆయన అపార కరుణను, మానవ సేవకు ఆయన చేసిన జీవితాంత ప్రణాళికను గుర్తు చేస్తున్నాయి. ఆయన బోధించిన నిస్వార్థ సేవ భావం ఇప్పటికీ కోట్ల మందిని ప్రేరేపిస్తోంది.” ?“సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలలో జంతు సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. నేడు జరుగుతున్న గోదాన కార్యక్రమంలో పాల్గొన్నాను. రైతులకు అందిస్తున్న ఆవుల్లో ఇవి గిర్ ఆవులు. మన సమాజ అభ్యున్నతికి బాబా చూపిన మార్గంలో మనమందరం ముందుకు సాగాలి.”„శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల నేపథ్యంలో ప్రధాన మంత్రి గారి పుట్టపర్తి పర్యటన ఆధ్యాత్మికత, సేవా భావం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.

## ఆత్మకూరు, శ్రీధర్ గార్డెన్స్ లో ప్రారంభమైన జిల్లా స్థాయి అన్నదాత సుఖీభవ

– పీఎం కిసాన్ 2025-26 రెండవ విడత పంపిణీ కార్యక్రమం



**ఆత్మకూరు నవంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి ) :** పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జేసి ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో పావని, వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి, ప్రజాప్రతినిధులు, తదితరులు వై ఎస్ ఆర్ కడప జిల్లా, పెండ్లిమర్రి నుండి రాష్ట్రవ్యాప్తంగా 46.22 లక్షల మంది రైతులకు రూ. 3,077 కోట్లు.. వారి ఖాతాల్లో జమచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. జిల్లా స్థాయిలో 1,95,866 మంది రైతులకు రూ. 130.20 కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గంలో 34,223 మంది రైతులకు రూ. 22.95 కోట్లు లబ్ది ఒక్కొక్క రైతుకు అన్నదాత సుఖీభవ క్రింద రూ. 5వేలు మరియు పీఎం కిసాన్ కింద 2వేలు మొత్తం రూ.7 వేలు జమ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ నిధుల విడుదల వివరాలు ఉదయగిరి నియోజకవర్గంలో 45275 మంది లబ్ధిదారులకు రూ. 30.18 కోట్లు. ఆత్మకూరు నియోజకవర్గంలో 34223 మందికి రూ. 22.95 కోట్లు. కావలి నియోజకవర్గంలో 18305 మందికి రూ. 11.93 కోట్లు. కోవూరు నియోజకవర్గంలో 16938 మందికి రూ. 10.94 కోట్లు. సర్వేపల్లి నియోజకవర్గంలో 27958 మందికి రూ. 18.59 కోట్లు. నెల్లూరు నియోజకవర్గంలో 5299 మందికి రూ. 3.48 కోట్లు. వెంకటగిరి నియోజకవర్గంలో 16015 మందికి రూ. 10.64 కోట్లు. కందుకూరు నియోజకవర్గంలో 31853 మందికి రూ. 21.46 కోట్లు. జిల్లాలో మొత్తం 1,95,866 మంది రైతులకు రూ. 130.20 కోట్లు జమ


## పెండ్లి మర్రి హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఘన స్వాగతం!



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కు వై ఎస్ ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రి మండలం లో ఏర్పాటు చేసిన కార్య క్రమము లో రైతులతో కలసి నిధుల విడుదల కార్యక్రమం లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పెండ్లిమర్రి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నందు ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెనాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఎం ఎల్ సి రాం గోపాల్ రెడ్డి,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి…వీరితో కడప,పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్,చిన్నయ్య, తదితరులు నాయకులు పుత్తా నరసింహా రెడ్డి, రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మ 2.35 గం.లకు రోడ్డు మార్గాన మన గ్రోమోర్ సెంటర్ (ఫెర్టిలైజర్ షాప్) లో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్……..సూపర్ హిట్




**చాగలమర్రి , నవంబర్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రభుత్వ మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం , నేడు అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులను విడుదల చేయనుంది. రాష్ట్ర వాటా కింద 5000 రూపాయలు , కేంద్రం వాటా కింద 2000 రూపాయలతో కలిపి , రైతుల ఖాతాల్లో మొత్తం 7000 రూపాయలు జమ కానుంది.కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమరిలో సిఎం చంద్రబాబునాయుడు నిధులను విడుదల చేస్తున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కు , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు , డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు , విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కు , ఆళ్ళగడ్డ నియోజకవర్గం ఎంఎల్ఎ భూమా అఖిలప్రియకు , టీడీపీ యువ నాయకులు భూమా భార్గవరామ్ కు , భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లకు చాగలమర్రి మండల టీడీపీ యువ నాయకుడు జెట్టి కుమార్ అభినందనలు తెలియజేశారు.

## అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు నవంబర్ 19(ప్రజా జ్యోతి ):** శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రివర్యులు, స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి గారి స్మారకార్థం ఎమ్మిగనూరులో నవంబర్ 28 నుంచి నిర్వహించనున్న అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మాచని మహేష్, పలువురు టీడీపీ నాయకులు, టోర్నీ మెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సీఎం గారు ఉల్లి రైతుల నష్టపరిహారం పై ప్రకటన చేయండి.

వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ డిమాండ్.



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గతంలో ఎన్నడూ లేనంతగా తీవ్రంగా నష్టపోయిన ఉల్లి రైతును ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం నాడు నష్టపరిహార ప్రకటన చేయాలని వైసీపీ రాష్ట్ర నిర్వహణ మండలి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ డిమాండ్ చేశారు.కమలాపురంలో బుధవారం ఉదయం ఆయన మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రి వీరపనాయన పల్లి కమలాపురం మండలాలలో లో ఉల్లి పంట భారీగా సాగు చేసి గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయారన్నారుకర్నూలు జిల్లాలో మార్కెట్ యార్డ్ నుంచి ఉల్లిని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా పైన దృష్టి కేంద్రీకరించకపోవడం దురదృష్టకరమన్నారు.కర్నూలు జిల్లాలో ఇచ్చిన విధంగా రైతులకు హెక్టర్ పొలానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని జిల్లా కలెక్టర్ పార్లమెంటు సభ్యుడు అవినాష్ రెడ్డి గారికి హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు అమలకు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు ఉల్లి పంటను సాగు చేసిన రైతులు పంటను నమ్ముకుని అధిక వడ్డీలకు అప్పులు చేసి సాగు చేసిన ఉల్లి పంట కి మొత్తం గిట్టుబాటు ధర లేక రైతాంగం మొత్తం ఎవరిని కదిలించి నా కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు ముఖ్యమంత్రి కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలానికి నేడు వస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి ఉల్లి రైతుల సమస్యలు తెచ్చి తగిన పరిహారం అందేలా ముఖ్యమంత్రితో ప్రకటన చేపించాలని ఆయన కోరారు.

# కేవీకే బనవాసి లో 21వ విడత కిసాన్ సమ్మాన్ నిధి, అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం





**ఏమ్మిగనూరు నవంబర్ 19(ప్రజా జ్యోతి ):** కృషి విజ్ఞాన కేంద్రం కె వి కె బనవాసి లో పీఎం కిసాన్ 21వ వాయిదా మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి 130 మంది రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి రబీ పంటలు అయిన శనగ, వేరుశెనగ, వరి, మిరప మరియు ఉల్లిగడ్డ పంటల్లో అనుసరించాల్సిన ఉత్తమ వ్యవసాయ నీటి-ఎరువు నిర్వహణ పద్ధతులు, పురుగు–రోగాల పర్యవేక్షణ, సమయానుసారం విత్తనం, వర్షాభావ నిర్వహణ వంటి అంశాలను రైతులకు వివరించారు.కేవీకే శాస్త్రవేత్తలు డా. టి. శ్రీచందనా, డా. ఎం.వి. నిరంజన్ రెడ్డి, డా. వై. మౌనిక రైతులతో పరస్పర చర్చలు నిర్వహించి, కేవీకే అందించే సాంకేతిక సేవలు, నేల ఆరోగ్య పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, ఫార్మ్ అడ్వైజరీ సేవలు, ప్రదర్శనలు తదితర వివరాలను తెలియజేశారు. అదేవిధంగా, కేవీకే ఫార్మ్ లో విత్తనాల లభ్యత గురించి కూడా రైతులకు సమాచారం అందించారు.మిల్లెట్ విలువవృద్ధి ప్రాసెసింగ్, పప్పుధాన్యాలలో నాణ్యమైన విత్తనోత్పత్తి, మరియు కాటన్‌లో హెచ్డిపిఎస్ విధానాలను విజయవంతంగా అమలు చేసిన పురోగమి రైతులను ఈ కార్యక్రమంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు జాతీయ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించిన కేవీకే బనవాసిని అభినందించారు.

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి:

ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య

**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీ యడమే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా దుష్ప్రభా వం చూపుతాయని విద్యార్థు లు మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలని శ్రీ కన్యకా పర మేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎస్ కే పి) ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య విద్యార్థు లకు తెలిపారు.బుధవారం స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో కళాశా ల ప్రిన్సిపాల్ డా. లక్ష్మయ్య అధ్యక్షతన,ఎన్ఎస్ ఎస్, ఎన్ఎంబిఏ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ల ఆధ్వర్యం లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వ హించబడింది.ఈ కార్యక్రమం లో విద్యార్థులు, అధ్యాపకులు సమూహంగా పాల్గొని "మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ" చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యా లు యువత భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా కుటుంబం, సమాజం పై కూడా




దుష్ప్రభావం చూపుతాయి. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే కాకుం డా,తమ చుట్టూ ఇలాంటి అక్రమ కార్యకలాపాలు కనిపిం చిన వెంటనే సంబంధిత పోలీ సు అధికారులకు సమాచారం అందించి సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపా ల్ రవిశంకర్ శర్మ, అధ్యాపకు లు ఎన్.ఏ.అల్తాఫ్, ఎన్. నారాయణ,డి.ఉమర్ షరీఫ్, డా. జి.రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ విద్యార్థుల్లో జాగృతి తీసుకురా వడంలో ఇలాంటి కార్యక్రమా లు ఎంతో




ఉపయుక్తమని వారు అభిప్రా యపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రచార కార్యక్రమా లు చేపట్టేందుకు సిద్ధమయ్యా రు.చివర గా,విద్యార్థులు"డ్రగ్స్ కు నో జీవితానికి యెస్"అనే నినాదా లు చేస్తూ కార్యక్రమా న్ని విజయవంతం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించాలి





వైసీపీ హయాంలో గ్రామ అభివృద్ధి కుంటుపడిందిబి
కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని చూసి పార్టీలకు చేరికలుబి
టిడిపిలోకి చేరిన గంజహల్లి వైసీపీ ఎంపిటిసిల అనుచరులు
వైసీపీకి గట్టి షాక్.

**ఏమ్మిగనూరు నవంబర్ 19(ప్రజా జ్యోతి ):** రానున్న రోజుల్లో స్థానిక సంస్థలగానీ ఏ ఎన్నికలు వచ్చినా కూటమి నాయకులందరూ కలిసి తిరుగులేని విజయం సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం గోనెగండ్ల మండలం గంజహల్లి గ్రామ వైసీపీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ ఎంపిటిసి బందే నవాజ్ వారి అనుచరులు 60 కుటుంబాలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును చూసి పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, కేవలం ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిందని అందువలన రాష్ట్ర ప్రజలు వైసిపికి 11 సీట్లు కేటాయించారని విమర్శించారు. బడుగులకు న్యాయం జరిగిందంటే ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యం అవుతుందన్నారు. గంజహల్లి బడేసాబ్ తాత దర్గాకు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారని, అక్కడ సాగు తాగునీరు వసతిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. అక్కడున్న చెరువుకు నీళ్లు తెప్పిస్తానని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తాగునిటి సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాతనలో వైఎస్ఆర్సిపి కోటి సంతకాల రచ్చబండ

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం లో భాగంగా కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కావాలన్న పేదవాడి కలను కూటమి ప్రభుత్వం ఛిద్రం చేస్తోందని మైనార్టీ వక్ బోర్డు మాజీ డైరెక్టర్ టిఎండి ఉశేని, వైసిపి సీనియర్ నాయకులు ఆర్వి మోహన్ రెడ్డి, మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యులు చాంద్బాషా లు అన్నారు. బుధవారం రాత్రి రాతన గ్రామంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం లో భాగంగా కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు, పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో పాటు, ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని భావించి, గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్రెడ్డి 17 కొత్త ప్రభుత్వ



మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు ముందుకు రావడం సరికాదన్నారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణం చెందకుండా ఉండేందుకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామాం జనేయులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోదండ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కడప జిల్లా లోఅన్నదాత సుఖీభవ- పి ఎం కిసాన్ నిధుల విడుదల

**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నియోజక వర్గాల వారీగా వివరాలు జిల్లాలో మొత్తం లబ్ధిదారులు: 1,94,047 నగదుమొత్తం: రూ.97.02 కోట్లు పిఎం కిసాన్ మొత్తం: రూ.34.35 కోట్లు మొత్తం చెల్లింపు: రూ.131.37 కోట్లు 1.కమలాపురం నియోజక వర్గం: లబ్ధిదారుల సంఖ్య 30,700 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.15.35 కోట్లు పిఎం కిసాన్ రూ.5.32 కోట్లు మొత్తం రూ.20.67 కోట్లు 2 బద్వేల్ నియోజక వర్గం: లబ్దిదారుల సంఖ్య 34,148 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.17.07 కోట్లు పిఎం కిసాన్ రూ.6.17 కోట్లు మొత్తం రూ.23.25 కోట్లు 3.జమ్మలమడుగు నియోజక వర్గం: లబ్దిదారుల సంఖ్య 35,184 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.17.59 కోట్లు పిఎం కిసాన్ రూ.6.22 కోట్లు మొత్తం రూ.23.81 కోట్లు 4.కడప నియోజక వర్గం:లబ్దిదారుల సంఖ్య 1,576 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.0.79 కోట్లు పిఎం కిసాన్ రూ.0.19 కోట్లు మొత్తం రూ.0.98 కోట్లు 5.మైదుకూరు నియోజకవర్గం: లబ్దిదారుల సంఖ్య 34,081 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.17.04 కోట్లు పిఎం కిసాన్ రూ.6.15 కోట్లు మొత్తం రూ.23.19 కోట్లు 6.ప్రొద్దుటూరు నియోజక వర్గం లబ్దిదారుల సంఖ్య 10,326 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5.16 కోట్లు పిఎం కిసాన్ రూ.1.85 కోట్లు మొత్తం రూ.7.02 కోట్లు 7.పులివెందుల నియోజక వర్గం:లబ్దిదారుల సంఖ్య 41,980 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.20.99 కోట్లు పిఎం కిసాన్ రూ.7.32 కోట్లు మొత్తం రూ.28.31 కోట్లు 8.రాజంపేట నియోజకవర్గం లబ్దిదారుల సంఖ్య 6,052 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.3.03 కోట్లు పిఎం కిసాన్ రూ.1.12 కోట్లు మొత్తం రూ.4.14 కోట్లు.

## అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్'లి పథకంలో భాగంగా అన్నదాతకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం చేస్తామన్న సూపర్ సిక్స్ హామీని నిలబెట్టుకుంటూ..



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మొదటి విడత కింద ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున 2025 ఆగస్టు 2వ తేదీన రైతు ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. నేడు రెండో విడత నిధులను విడుదల చేసే కార్యక్రమం లో భాగంగా మైదుకూరు మండలం వనిపెంట నందలి కృషి విజ్ఞాన కేంద్రం నందు మైదుకూరు అసెంబ్లీ నియోజజవర్గంలో 34,081 మంది రైతులకు రూ. 23.19 కోట్ల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.

## అన్నదాత సుఖీభవ - పి యం కిసాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అన్నదాత సుఖీభవ - పి యం కిసాన్ 2025-26 రెండవ విడత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు 10,326 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 2 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా డి సి ఓ మరియు ప్రొద్దుటూరు మండలం ప్రత్యేక అధికారి వెంకట సుబ్బయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, ఏడి అనిత,ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ,చెన్నంరాజుపల్లె సొసైటీ అధ్యక్షులు పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి,లింగాపురం ఏజిఆర్ ఏజిఆర్బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, ఎమ్మార్వో గంగయ్య, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఏవో నరహరి,ప్రొద్దుటూరు నియోజకవర్గ రైతు సోదరులు పాల్గొన్నారు.

## సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా నిర్వహించిన రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి లోని స్థానిక సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించడం జరిగినది . ఈ జయంతి కార్యక్రమంలో సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ దండు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రాణి ఝాన్సీ లక్ష్మీబాయి గారు 1857వ సంవత్సరం నవంబర్ 19వ తేదీన జన్మించారు ఆమె పుట్టినరోజు సందర్భంగా శ్రీ శక్తి దివాస్ కూడా జరుపుకుంటారు ఆనాటి భారత స్వాతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ రాణి. ఆమె ఝాన్సీ సంస్థానాన్ని బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా విరోచితంగా రక్షించుకున్నారు. రాణి ఝాన్సీ లక్ష్మీబాయి, పోరాటం భారతదేశ జాతీయ వాదానికి ప్రతికగా నిలిచింది మరియు ఆమె ఒక శక్తివంతమైన నాయకురాలుగా గుర్తింపు పొందారు... ఆమెని ఒక స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా అలా ఎదగాలి అని విద్యార్థినీయులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు....

## మావోయిస్టు పార్టీ నాయకులను ఎదురు కాల్పుల పేరట బూటపు ఎన్ కౌంటర్లను చెయ్యడాన్ని ఖండించండి:

సురేష్



**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):**అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలో సిపిఐ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా ,ఆయన భార్యను మరికొంతమంది మావోయిస్టు లను వేరే ప్రాంతాలలో పోలీసు లు పట్టుకొని వచ్చి చిత్రహింస లకు గురిచేసి ఎదురుకాల్పుల పేరిట బూటకపు ఎన్కౌంటర్ ను చేయడం అమానుషం ఈ హత్యాకాండను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ పట్టణ కార్యదర్శి బి. సురేష్ అన్నారు. సురేష్ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సెక్రటరీ దేవ్ జీ , మరి కొంతమంది మావోయిస్టులు పోలీసుల అదుపులోనే ఉన్నారని విస్తృ తంగా ప్రచారం జరుగుతున్న ది.వారికి ఎటువంటి ప్రణాహా న్ని తలపెట్టకుండా వెంటనే ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేస్తూ వారిని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నా ము.ఆపరేషన్ కగార్ లో భాగం గానే 2026 మార్చి చివరకు మావోయిస్టులు అనే వారిని లేకుండా చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటిం చిన ప్రకారమే మావోయిస్టుల ను లక్ష్యంగా చేసుకుని హత్య లు చేయడం జరుగుతున్నది. మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా మావోయిస్టులను వివిధ ప్రాంతాలలో పట్టుకొని హత్యలు చేయడం జరుగుతు న్నది.కార్పొరేట్ కంపెనీలకు సహజ సంపదలను దోచిపెట్ట డానికి చేస్తున్న హత్యలు మారేడుమిల్లి లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించాలి, మోడీ ప్రభుత్వం వెంటనే మా వోయిస్టు పార్టీ నాయకులతో శాంతి చర్చలు జరపాలని కోరా రు.

## మహానాడు సక్సెస్ సరే ఉక్కు పరిశ్రమపై ఇచ్చిన హామీ ఎక్కడ సీఎం సార్

- ఏఐఎస్ఎ జిల్లా కన్వీనర్ అనిల్



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నేడు కడప జిల్లా కమలాపురంలోని పెండ్లి మర్రిలో అన్నదాత సుఖీభవ 2వ విడత రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు మహానాడు ను కడప జిల్లా ప్రజలు సక్సెస్ చేసారు అన్నారు, కానీ ఆ వేదికగా పది రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారం భిస్తామని మీరు ఇచ్చిన ఉక్కు పరిశ్రమ హామీ ఏమైంది? అని అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అనిల్ అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ. . కడప జిల్లాలోని చదువు పూర్తయినవిద్యార్థులు కు ఉద్యోగ అవకాశాలు లేక 10 వేలు 15 వేల జీతానికి ఇతర రాష్ట్రాలల్లో పనిచేస్తున్నారు అని కడప లో ఉక్కు పరిశ్రమ నిర్మాణం అయితేనే. నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చాలా మంది కువైట్ గల్ఫ్ వంటి దేశాలకు వెల్లి బానిసలుగా బతుకుతున్నారని అన్నారు. ముఖ్యమంతి ఉక్కు పరిశ్రమపై అసలు మాట్లాడక పోవడం బాధకారం అన్నారు.

## యోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు



**ఆళ్లగడ్డ నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** కార్తీక మాసం చివరి రోజు బుధవారము 19వ తేదీ స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్ద కందుకూరు గ్రామంలో వెలసిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ఉదయం కీర్తిశేషులు చాటకొండ ఓబులేశ్వర అయ్యా( శ్రీనివాస కాఫీ పొడి ) కిరాణం అంగడి వారి కుటుంబ సభ్యుల చేత భక్తులు చేత అభిషేకాలు మరియు విశేష పూలలంకరణ జరిగినది. అక్కడికి వచ్చిన వారందరికీ తీర్థప్రసాదాలు మరియు ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ వారి చేతుల మీదుగా జరిగినది. అలాగే శ్రీరామ దండు భజన సంఘం (పుల్లయ్య ) వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## గుత్తి మండలం బేతపల్లి సోలార్ పవర్ ప్లాంట్ కు భూములు ఇచ్చిన రైతుల బాధలను తెలుసుకున్న సిపిఐ నాయకులు



**గుత్తి నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** ఈరోజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణ చేస్తున్న గ్రామాలు బేతపల్లి ధర్మాపురం బాచుపల్లి కరిడికొండ ఊటకల్లు గ్రామాలలో పర్యటన చేసి రైతులు వ్యవసాయ కార్మికులు వృత్తిదారులు పరిస్థితులు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు గారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రధానంగా రైతులు కొంతమంది తెలియకుండానే సోలార్ ప్రాజెక్టుకు ఇచ్చేశామని అందువల్ల మేము పూర్తిగా నష్టపోతున్నామని ఇప్పుడు మాకు అర్థమవుతుందన్నారు అయితే ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు కొంతమందిని బలవంతంగా భూములు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతులు తెలిపారు సోలార్ యజమానులు కూడా ముందుగా భూమి చుట్టుప్రక్కల కొనుగోలు చేసి మధ్యలో ఉన్న రైతులను బెదిరించి బలవంతంగా భూసేకరణ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు నిజంగా రైతులు ఇష్టపడి ఇచ్చినట్లయితే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయం చేయాలన్నారు అదేవిధంగా భూములు మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు చేతివృత్తిదారులకు 19 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నెలకు 5 రూపాయలు చొప్పున లేదా సంవత్సరానికి 60వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి వలసలు నివారించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు 2013 భూ సేకరణ చట్టం పైన జిల్లా కలెక్టర్ గారు ఆర్డీవో గారు ఎమ్మార్వో గారు భూసేకరణ జరుగుతున్న గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరి ఎం కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు రాధాకృష్ణ సహాయ కార్యదర్శి భాస్కర్ సిఐటియు మండల కార్యదర్శి నిర్మల రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగప్ప నాగ లింగయ్య గుత్తి మండల అధ్యక్షులు చందు వన్నూరమ్మ రామేశ్వరి సుజాత తదితరులు పాల్గొన్నారు

## విశాఖపట్నం లో జరిగే సీఐటి యు అఖిల భారత మహాసభలు కొరకు ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలి



**పోడూరు,నవంబర్ 19,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ )** విశాఖలో డిసెంబర్ 31,జనవరి 4వరకు జరిగే సీఐటి యు అఖిల భారత మహాసభలకు ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆశా వర్కర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు దిగుపాటి జ్యోతి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పండితవిల్లూరులో బుధవారం ఈ మహాసభలకు సొసైటీ వద్ద విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పక్షాన, ప్రజల మేలు కోసం కార్మికుల కోసం జరిపే ఈ మహాసభలకు విరివిగా ప్రజలనుండి విరాళాలు సేకరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆశాలు పాల్గొని విరాళాలు సేకరించారు.

## ఇందిరా గాంధీ 108వ జయంతి ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

**దేశం కోసం త్యాగాన్ని తన జీవిత ధర్మంగా మార్చుకున్న మహానీయురాలు ఇందిరాగాంధీ - ఇర్ఫాన్ బాషా**



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు 1 టౌన్ సర్కిల్‌లోని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారతరత్న, మాజీ ప్రధానమంత్రి ఉక్కుమహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలను ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ దేశం కోసం త్యాగాన్ని తన జీవిత ధర్మంగా మార్చుకున్న మహానీయురాలు ఇందిరమ్మ. జాతి అభ్యున్నతి, ప్రజాస్వామ్య రక్షణ, మహిళా సాధికారత, దేశ బలం కోసం ఆమె చేసిన సేవలు అపారమైనవి. దేశ సమగ్రత కోసం జీవితం అర్పించిన ఈ మహత్తర నాయకురాలి జయంతి సందర్భంగా హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ నాయకత్వ లక్షణాలు, హరిత విప్లవం ద్వారా ఆహార భద్రత కల్పించడం, "గరీబ్ హటావో" ద్వారా పేదల అభ్యున్నతి, అణు పరీక్షల ద్వారా ప్రపంచానికి భారత్ శక్తి చాటడం ఇలా ఎన్నో చారిత్రక నిర్ణయాలతో ఆమె భారత రాజకీయాల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్నారని ఆయన పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితానికంటే దేశహితాన్ని ముఖ్యంగా చూసిన ఇందిరమ్మ గారి స్ఫూర్తి ప్రతి భారతీయునికి ధైర్యం, నమ్మకం నింపుతుంది అని ఇర్ఫాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ ఎల్లయ్య, షైక్ ఖాలాందర్, మౌలాలి, గౌస్, ఖాదర్ బాషా, అలాగే పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం కార్యక్రమం



**శిరివెళ్ల నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** గురువారం నాడు సిరివెళ్ల గ్రామంలో మినీ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈడిగ సంజీరాయుడు రైస్ మిల్ గారి ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క కార్యక్రమానికి అచలానంద ఆశ్రమం బ్రహ్మంగారిమఠం శ్రీ శ్రీ విరజానంద స్వామి వారు వస్తున్నట్లు తెలిపారు. కావున సిరివెళ్ల మండల పరిధిలోని హిందూ బంధువులందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయంగా చేయాలని వారు పిలుపునిచ్చారు.

## డిగ్రీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం.






**శిరివెళ్ల నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** స్థానిక ఎర్రగుంట్లలోని ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నూతనంగా డిగ్రీలో చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఇంద్రావతి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా కోయిలకుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు భాస్కర్ రెడ్డి విశిష్ట ఉపన్యాసం అందరిని ఆకట్టుకుంది. విద్యార్థులకు సమయపాలన పాటించడం, దృఢత్వం, కష్టపడే స్వభావం, సమూహంలో కలిసి పనిచేయడం వంటి విషయాలపై విలువైన సూచనలు చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జనార్ధనుడు డిగ్రీ మూడో సంవత్సరంలోని విషయాలన్నింటినీ విహంగ వీక్షణం చేశారు. కళాశాల ఎన్సిసి కన్వీనర్ ఖాసీం సాహెబ్ మాట్లాడుతూ ఎన్సిసి లో చేరడం వల్ల ప్రయోజనాలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసరావు సామాజిక సేవ దృఢత్వం కలిగిన వారిగా విద్యార్థులు తయారు కావాలని తెలియజేశారు. విద్యార్థులకు ఏర్పడే సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ ఉన్నారా అన్నారు. విద్యార్థుల ప్రత్యేక సమస్యల గురించి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ విజయరేఖ ప్రస్తావించారు. కార్యక్రమానికి అధ్యక్షతన కళాశాల ఆంగ్ల ఆధ్యాపకుడు కృష్ణమూర్తి భాస్కర్ రెడ్డినీ ప్రత్యేకంగా సన్మానించారు. అధ్యాపకులు బాలకోటయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. అధ్యాపక ఇతర సిబ్బంది శివప్రసాద్ గురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వైద్యశాలల అభివృద్ధికి కలెక్టర్ దృష్టి



**బాపట్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలల్లో అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి, వినోద్‌కుమార్. తెలిపారు. బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో వైద్య విధాన పరిషత్ ఆధీనంలోని వైద్యశాలల పనుల పురోగతిని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇందుకోసం రూ.23.75 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో స్కానింగ్ సెంటర్లు, క్రిటికల్ కేర్ యూనిట్ల నిర్మాణ పురోగతి ప్రతి వారం స్పష్టంగా కనిపించాలన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులతో చీరాల, బాపట్ల ప్రాంతీయ వైద్యశాలల్లో మౌలిక వసతులు బలోపేతం చేస్తున్నామని తెలిపారు. క్రిటికల్ కేర్ యూనిట్‌ను 2026 మే నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీఎంఐడిసి ఇంజినీర్లు ప్రతి వారం కలెక్టరేట్‌కు నివేదిక పంపాలన్నారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల కోసం ఆర్టిజం సెంటర్లు, భవిత కేంద్రాల ఏర్పాటుకు వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చీరాల ఈపురుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆర్టిజం కేంద్రం ఏర్పాటుకు అనుమతులు లభించాయని తెలిపారు. బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో రూ.27.5 లక్షలతో ఆర్టిజం కేంద్రం, అలాగే భవిత కేంద్రం ఏర్పాటు చేయడానికి అనుకూలత ఉందని సూచించారు. సమావేశంలో వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డా. పద్మావతి, ఏపీఎంఐడిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ వైసీపీ నాయకులు కు వివాహ శు భలేఖలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులకు ప్రజాప్రతినిధులకు లీడర్లకు కార్యకర్తలకు అనుబంధ సంఘాల నాయకులకు జగన్మోహన్ రెడ్డి అభిమానులకు రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త ఎక్స్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారి అన్న తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కూతురి వివాహ ఆహ్వాన పత్రి కలు అందరికీ ఇచ్చి పెళ్లికి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపీపీ నడుములు, మీనుగా బసవరాజు, వైస్ ఎంపీపీ ప్రసాద్,ఎ సి ఎర్రిస్వామి,రాకెట్ల అశోక్,మురిగిరిపల్లి ఓభన్న,మండల అధ్యక్షులు ఎర్రిస్వామి రెడ్డి,కోడికి గోవింద్,వేమన్న,మైనుద్దీన్,అసిఫ్,చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు మండల వ్యాప్తంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, నిధులు 6.93 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలకు జమ వ్యవసాయ అధికారి మహేష్..



**కంబదూరు: నవంబర్ 19 (ప్రజా జ్యోతి) రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల వ్యాప్తంగా పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ 2వ విడత నిధులు పి ఎం కిసాన్ 10 వేల561 మంది రైతులకు 2.11 కోట్లు మరియు అన్నదాత సుఖీభవ 9641 మంది రైతులకు4.82 కోట్ల రూపాయలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, కంబదూరు మండల వ్యాప్తంగా మొత్తం 6.93 కోట్ల రూపాయలు నిధులు నేరుగా రైతుల ఖాతాలకు జమ అయ్యాయని వ్యవసాయ అధికారి మహేష్ బుధవారం మీడియాకు తెలిపారు.

## తుగ్గలి మండల సమస్యలపై అర్జీ ఇచ్చిన సిపిఎం మండల నాయకులు

**శ్రీరాములు, కొండారెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణస్వామి, ఆంజనేయులు,**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జి,ఎర్రగుడి గ్రామంలో బుధవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలొపాల్గొన్న ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కి తుగ్గలి మండలంలోని పలు సమస్యలు గురించి వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు, తుగ్గలి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని మండలంలోని అన్ని రోడ్లు రిపేరు చేయాలని ఉప్పర్ల పల్లె లో ఉపాధి పనులు పెట్టాలని గోల్డ్ మైనింగ్ కంపెనీలో యువతి యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మోడల్ స్కూల్ నిర్మించాలి అని జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని, ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఎమ్మెల్యే గారికి అర్జీ ఇచ్చిన సిపిఎం నాయకులు

# బద్వేల్ పురపాలక సంఘంలో స్మశాన వాటికలలో మౌలిక వసతులు శూన్యం

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్మశాన వాటికల సందర్శన




**బద్వేల్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెల్లూరు రోడ్డులోని హిందూ స్మశాన వాటికను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘం దినదినాభివృద్ధి చెందుతూ కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పినట్టు బద్వేలు బస్తీగా రూపాంతరం చెందుతూ పట్టణంలో నివసిస్తూన్న ప్రజలు నానాటికి పెరుగుతున్నప్పటికీ జనాభాకు అనుగుణంగా పురపాలక సంఘ పరిధిలో స్మశాన వాటికలు లేవని, ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికల పరిస్థితి కూడా చాలా దీనావస్థలో ఉందని, స్మశానవాటికలలో కనీస మౌలిక వసతులు కూడా లేవని, చనిపోయిన వ్యక్తి చివరి మజిలీకి కూడా బంధువులు అనేక అవస్థలు పడి అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడిందని, మున్సిపాలిటీ పరిధిలో ఏ స్మశాన వాటికలో కూడా కర్మకాండలు నిర్వహించుకొనుటకు స్నానాలు చేయుటకు సరైన వసతి లేదని, అన్ని స్మశాన వాటికలు కంపచెట్లతో నిండి భయంకర స్థితిలో ఉన్నాయని, నెల్లూరు రోడ్డు స్మశాన వాటిక ఈ మధ్య కురిసిన వర్షాలకు పూర్తిగా నీటితో నిండిపోవడంతో ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించుకొనుటకు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, పురపాలక సంఘ పరిధిలో స్మశానవాటికలలో మౌలిక వసతులు శూన్యమని, స్మశాన వాటికల అభివృద్ధిని మున్సిపల్ అధికార పాలకవర్గాలు పూర్తిగా విస్మరించారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్మశాన వాటికల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు శాశ్వతమైన చర్యలను చేపట్టాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, కార్యదర్శి షేక్ ఆదిల్, రూరల్ కార్యదర్శి ఎం. ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. ప్రవీణ్ కుమార్, సి. సుధాకర్, పట్టణ నాయకులు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిన్నూరు శాఖా గ్రంధాలయంలో ఆకట్టుకున్న మహిళల రంగవల్లుల పోటీలు.





పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 19. జిన్నూరు శాఖా గ్రంధాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళ దినోత్సవంను పురస్కరించుకుని మహిళలకు రంగవల్లుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం మ్యూజికల్ చైర్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను భూపతి రాజు రామ సీత టి కుమారి కె శిరీష సిఆర్పి భారతి నిర్వహించారు. పోటీలకు ముందు పాలకొల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దాసర రత్నరాజు విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఐడియల్ స్కూల్ విద్యార్థులుఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను మాజీ సర్పంచ్ పాలవలస తులసీరావు తిలకించి ప్రశంచించారు. ఉపాధ్యాయులు నాళం గుప్తా కొమ్మోజు మధుసూదన్ కేజీబీవీ సత్యనారాయణలు విద్యార్థులకు ఎక్కాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో గ్రంథాలయ అధ్యక్షులు పెనుమత్స సూర్యనారాయణరాజు ఉపాధ్యక్షులు బూడి కృష్ణ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి ఆచంట సాయిరామ్ కార్యవర్గ సభ్యులు వల్లూరి నాగవర ప్రసాద్ ఇళ్ళజనార్ధన్ రావు గ్రంథాలయ పాలకు రాలు బి జోగారత్నం తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిధులు కాజేసిన దొంగలు ఎవరు

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్

**బద్వేల్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు సీమాంక్ ఆసుపత్రిలో గత ఐదు ఏళ్ళుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు దుర్వినియోగం చేశారని, నిధులు స్వాహా చేసిన అధికారులపై చర్యలు తీసుకొవాలని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బద్వేలు 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందిన అభివృద్ధి ఏమాత్రం జరగలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించిన ఆ నిధులు ఎక్కడికి వెళుతున్నాయో ఎవరికీ అంతు పట్టడం లేదని ఆయన అన్నారు గత కొన్ని రోజులుగా సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి నందు కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్కే అలియాస్ రామకృష్ణారెడ్డి అనే వ్యక్తి గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని ఆరోగ్యశ్రీ నిధులు కూడా దుర్వినియోగం చేశాడని ఇందులో కడపలో ఒక ప్రైవేటు హాస్పిటల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి ఆరోగ్యశ్రీలో నకిలీ డేటా ఎంట్రీ చేసి కోటి రూపాయలు స్వాహా చేసినట్లు అదేవిధంగా నూతనంగా వచ్చిన ఏసీలు తోపాటు ఫర్నిచర్, కంప్యూటర్లు అన్నీ కూడా మాయమైనట్లు ఆరోపణలు ఉన్నాయని, ఒక సాధారణ కాంట్రాక్ ల్యాబ్ టెక్నీషియన్ ప్రభుత్వ నిధులను స్వాహా చేయడానికి ఆయనకు ఏమైనా సర్వాధికారాలు ఉన్నాయా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాసుపత్రికి కేటాయించిన నిధులు విధులు అన్నీ కూడా హాస్పిటల్ కి సంబంధించిన మెడికల్ సూపర్నెంట్ కు తెలియకుండా ఏమీ జరగదని ఈ నిధులు స్వాహా పట్ల ఖచ్చితంగా గతంలో పనిచేసిన అధికారి మరియు ప్రస్తుత అధికారి పాత్ర ఉంటుందని ఈ ఆరోపణలపై కడపలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎవరు అనేది బహిర్గతం చేయాలని, అదేవిధంగా గత ఐదు సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలైన నిధులపై జరిగిన అవినీతిపై ఏసీబీ విచారణ జరిపి అసలు దొంగలు ఎవరు అనేది బట్టబయలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్పిటల్ కి సంబంధించి ఎక్రే ల్యాబ్ ఉన్న ఇంతవరకు ల్యాబ్ టెక్నీషియన్ ను తీసుకోకపోవడం అదేవిధంగా క్లినికల్ ల్యాబ్ ఉన్న పరికరాలు లేకపోవడం మహిళా డాక్టర్లు ఉన్నా కూడా స్కానింగ్ చేయాలంటే బయట ప్రైవేటు డయాగ్నస్టిక్స్ సెంటర్ కు పొమ్మనడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. చిన్న పిల్లలకు సంబంధించి ఇంక్యుబేటర్, ఫోటోథెరపీ లు ఉన్నా



కూడా అవి ఉపయోగంలో లేవు అక్కడ పనిచేస్తున్న సూపర్నెంట్ నిధులపై పెట్టిన శ్రద్ధ విధులపై పెట్టి ఉంటే హాస్పిటల్ అభివృద్ధి చెంది ఉండేది . తక్షణమే రాష్ట్ర వైద్యశాఖ అధికారులు మరియు జిల్లా వైద్య శాఖ అధికారులు కాంట్రాక్టర్ ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణారెడ్డి పై అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఐదేళ్లుగా జరిగిన అవినీతిపై ఏసీబీ మరియు విజిలెన్స్ వారిచే విచారణ జరిపి దొంగలను బట్టబయలు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మణిరత్నం, శంకర్ లు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత ప్రారంభించిన

పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులు ఎర్రగుడి రైతు సేవ కేంద్రం ఆవరణలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలకు మహిళ రైతులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెకు ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడే అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసిందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం కింద రెండవ విడతగా రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 రూపాయలు కేంద్రం వాట 2000 రూపాయల కలుపుకుని రైతుల అకౌంట్లో ?7,000 జమ చేస్తున్నామని అన్నారు. పత్తికొండ నియోజకవర్గం లో 54 వేల 774 మంది రైతులకు 27.387 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారని కానీ కుటుంబ ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పరికరాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే రైతులకు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పరికరాలు సబ్సిడీ కింద అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే ఇచ్చిన హామీలు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో



భారతీయ జనతా పార్టీ కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజశేఖర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దుగ్గల్ నాగేంద్ర, టిడిపి తుగ్గలి మండలం అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, బత్తిని వెంకటరాముడు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు

## చందోలు బగలాముఖి ఆలయానికి ఇంటర్నేషనల్ ఐఎస్ఓ 9001 అవార్డు



**బాపట్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా నిలబెట్టే మరో ఘనత చందోలు శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయానికి దక్కింది. ఆలయానికి ఐఎస్ఓ 9001 అంతర్జాతీయ ప్రమాణపత్రం లభించడం బాపట్లకు గర్వకారణమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. ఈ అవార్డును ఆలయ నిర్వహణకు అందజేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. హైమ్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కఠిన ప్రమాణాలతో అవార్డులు అందించే తమ సంస్థ, ఆలయం చరిత్ర, సేవలు, భక్తుల నమ్మకం వంటి అంశాలను విశ్లేషించిన తర్వాత సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. చందోలు బగలాముఖి ఆలయం దేశమంతటా ప్రసిద్ధిపొందిన శక్తి క్షేత్రమని, అన్ని ప్రమాణాలను సమృద్ధిగా పూర్తిచేసిందని వివరించారు. వేడుక సందర్భంగా వేద స్వస్తి మధ్య అతిథులను సత్కరించడం జరిగింది.

## హత్య.. ఆత్మహత్య... నవోదయ లో ప్రణతి ఆత్మహత్య విషయమై సిపిఎం పార్టీ బృందం విచారణ.

ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శిమూలి వెంగయ్య




**ఉదయగిరి, నవంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం కృష్ణాపురంలో జవహర్ నవోదయ విద్యాలయంలో గత రాత్రి ఆత్మహత్యకు గురైన కే ప్రణతి (15 ) విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తనిఖీ చేయడం నిర్వహించరు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులు ఎంతో కష్టపడి నవోదయ సీటు సంపాదించుకొని నవోదయలో చేరి విద్యను అభ్యసిస్తున్నారు సెంట్రల్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో ఈ నవోదయ పాఠశాల పరిశీలనలో ఉన్నది. గత రాత్రి పదవ తరగతి చదువుతున్న ప్రణతి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం పిల్లలందరూ నిద్రిస్తున్న సమయంలో పాప మొదటి అంతస్తు పైకి ఎక్కుతున్న కమ్మిలకు ఉరివేసుకొని చనిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసు వారు ఇన్వెస్టిగేషన్లో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు. నవోదయ పాఠశాల అంటే ఒక మంచి విద్యను నేర్చుకొని గొప్ప స్థాయికి ఎదగడానికి ఈ యొక్క విద్య ఎంతో క్రమశిక్షణతో ఉపాధ్యాయులు శిక్షణతో పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని పిల్లలను నవోదయకు పంపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు రెండు నెలల క్రితం జరిగిన ఘటన మరువకముందే నేడు ప్రణతి విద్యార్థిని ఆత్మహత్య జరగడం చాల బాధాకరం ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తుల రత్నయ్య, భవన నిర్మాణ కార్మికుల మండల కార్యదర్శి దండు జాన్సన్, సయ్యద్ కరీముల్లా, పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పీఠిన పట్టణ కార్యక్రమం



**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** 75 సంవత్సరాల పూర్తి చేసుకొని 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న టువంటి భారత రాజ్యాంగం అమృత్తోత్సవాలలో భాగం గా బుధవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లో భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళా విభాగం అధ్యక్షురాలు జింకలు. సరస్వతి ఆధ్వర్యం లో రాజ్యాంగ పీఠికను పట్టణం చేయించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లు కమ్యూనిటీ ఆర్గనైజర్ నంబూరి సురేఖ మరియు అంబేద్కర్ నగర్ సచివాల యం అడ్మిన్ షేక్ నూర్ మహమ్మద్ హాజరై మాట్లాడు తూ కాలనీలో ఉన్నటువంటి సమస్యలను త్వరగా పరిష్క రించాలంటే ఇప్పుడున్న ప్రభు త్వం పురసేవ బాగా ఉపయోగ పడుతుంది ప్రజలందరూ దాని పై అవగాహన పెంచుకొని పరిసర ప్రాంతాలను మీకున్న సమస్యలను పరిష్కరించు కోవచ్చని తెలియజేయడం జరిగింది.అనంతరం మెప్మా కమిటీ ఆర్గనైజర్ నంబూరు సురేఖ మాట్లాడుతూ ప్రపంచం లో లిఖితపూర్వకమైన అతిపె ద్ద రాజ్యాంగం మన భారత రాజ్యాంగం కనుక వీటిని రోజు చదువుతూ దాని గురించి వివరంగా పూర్తి తెలుసుకుంటే రాజ్యాంగంలో ఉన్న మౌలిక స్వభావమంతా మనకు అర్థమ వుతుందని తెలియజేశారు. కాలం మారుతున్న అనుసారంగా ప్రజల కూడా చట్టాలపై అవగాహన పెంచుకుంటే వారి కి వచ్చే ఏ సమస్య అయినా పరిష్కరించుకోగలు గుతారు కనుక రాజ్యాంగంపై అవగాహ న పెంచుకుంటూ చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిం దిగా ప్రజలు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి కొల్ల లక్ష్మి క్యాంటీన్ మల్లేష్ అమ్మ మరియు కాలనీ లోని పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగినది.

## హెల్త్ అండ్ హెల్త్ నిందితులనుంచి 15 కోట్ల రూపాయల రికవరీ



**దొర్నిపాడు నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు మండలంలో హెల్త్ అండ్ వేల్త్ పేరుతో ప్రజలను మోసం చేసిన నిందితులను పట్టుకుని వారి వద్ద నుంచి 15 కోట్ల రూపాయలు రికవరీ చేయడం జరిగింది. మోసపోయిన బాధితులకు అందరికీ న్యాయం చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.జిల్లా ఎస్పీ కి మరియు కలెక్టర్ కు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి బాధితులకు అందరికీ న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేయడంతో బాధితులందరికీ న్యాయం చేసేందుకు జిల్లా కలెక్టర్ తో మరియు ఆళ్లగడ్డ డిఎస్పి తో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చర్చించడం జరిగింది. నిందితుల కు సంబంధించిన ఆస్తులను స్వాధీనం చేసుకొని వాటిని అమ్మేసి బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భరోసా ఇవ్వడం జరిగింది.

# మాతా శిశు సంరక్షణ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పిస్తున్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డా. మీనా**

**పోడూరు, నవంబర్19,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**మాతా శిశు సంరక్షణ సేవలు సద్వినియోగం చేసుకోవాలని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డా. మీనా అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పండితవిల్లూరులో బుధవారం అప్పుడే పుట్టిన శిశువు నుండి 16 సంవత్సరాల పిల్లలకు వ్యాధినిరోధక టీకా వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నెలలనుండి 16 సంవత్సరాల పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయడం వల్ల పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నెలలో ఒకటి,రెండో బుధవారాలు, ఒకటి, రెండవ శనివారాలు టీకాలు వేస్తారని ఆమె తెలిపారు.సీజనల్ వ్యాధులు సంక్రమించకుండ వ్యాధి బారి నుండి తప్పించు కోవచ్చు నన్నారు. దీనితో వ్యాధులు దరి చేరవన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతా శిశు సంరక్షణ సేవలు చేయడం గర్భిణి స్త్రీలు,బాలింత లుకు ఆరోగ్య ప్రయోజనాలు తెలపడం అందివ్వడం జరుగుతుందన్నారు.శిశు సంరక్షణలో తల్లులు కు సూచనలు, మరియు సేవలు పటిష్టంగా ఇవ్వడం ద్వారా మాతృ మరణములు, శిశు మరణాలు లేకుండా నివారించవచ్చని తెలిపారు. గర్భిణీ స్త్రీలుకు నాణ్యత సేవలు ఇవ్వడం వారికి అవసరమయ్యే మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రె పాలు పట్టించడం వ్యాక్సిన్స్, సకాలం లో ఇవ్వడం జరుగుతుందన్నారు.ఒక సంవత్సరంలో సప్లిమెంటరీ ఆహారం ఆవశ్యకత,శిశు వులు డయేరియా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ విధం గా సేవలు అందించడం ద్వారా మాతృ శిశు మరణాలు రాకుండా నివారించ వచ్చునన్నారు. శీతాకాలం లో వచ్చే శీజనల్ వ్యాదుల గురించి గర్భిణీలకు అవగాహన కల్పించి సూచనలు సలహాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎ ఎన్ ఎమ్ కనకదుర్గ,ఆశా కార్యకర్తలు డి జ్యోతి, ఎ నాగలక్ష్మి, ఆశాజ్యోతి,



పి రత్నకుమారి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆదాయం పెంచడమే సీఎం నారా చంద్రబాబు లక్ష్యం

**వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చే దిశగా ప్రభుత్వం మంత్రి కొలుసు పార్థసారథి**


**బాపట్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతుల తలసరి ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని స్థిరమైన లాభదాయక రంగంగా తీర్చిదిద్దడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, గృహనిర్మాణసమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ రెండో విడత ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి రైతుకు రూ.20 వేలు ఇప్పటికే రెండు విడతల్లో రూ.14 వేల చెల్లింపు రైతుల సాగు పెట్టుబడిని తగ్గించేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలసి అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతుకు మొత్తం రూ.20 వేల రూపాయలు అందుతాయని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు రెండు విడతల్లో రూ.14 వేల చొప్పున జమ కాగా, మూడో విడత రూ.6 వేల చెల్లింపులు త్వరలో జరుగుతాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం భవిష్యత్తు వ్యవసాయం. రైతులు ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. 90 శాతం రాయితీతో బిందుసేద్య పరికరాలు, రాయితీపై విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ పరికరాలు సకాలంలో పంపిణీ అవుతున్నట్లు వివరించారు. పొలాల్లో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ వ్యయం గణనీయంగా తగ్గుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ కంటే ఎక్కువ యూరియా వరి ధాన్యానికి 24 గంటల్లో చెల్లించి రైతులకు ఎరువుల కొరత లేకుండా గత ప్రభుత్వంతో పోలిస్తే మరింత యూరియా పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్న ఏకైక రాష్ట్రం మనదేనని ఇది రైతుపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు రాష్ట్రానికి కీలకమైన పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసి ప్రజల సేవకు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**జిల్లాలో 1,60,441 మంది రైతులకు రూ.107 ఓకోట్లు కలెక్టర్**

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ రెండో విడత పంపిణీని దేశ ప్రధాన మంత్రి కోయంబత్తూరులో, రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లాలో ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,60,441 మంది రైతులకు రూ.107 కోట్ల రూపాయలను బదిలీ చేసినట్లు వివరించారు. వ్యవసాయం, ఉద్యాన, మత్స్య, ఆక్వా, పశుసంవర్ధక రంగాల్లో ఆధునిక అగ్రిటెక్నేచురల్ ఫార్మింగ్ పద్ధతులను వినియోగించే ఆదాయం పెరగాలన్నారు.

**రైతు కష్టాలు తెలిసిన నాయకుడు చంద్రబాబు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**

గత ప్రభుత్వం రైతులకు ఇచ్చింది రూ.13,500 అయితే, ఈ




ప్రభుత్వం రైతు పెట్టుబడికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేయడం రైతుపై ఉన్న ప్రేమకు నిదర్శనమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు. టెక్నాలజీ వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. కాల్వల మరమ్మతులు, విత్తనాలుఎరువులు పరికరాల సమయానుకూల పంపిణీతో రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలుస్తున్నామని తెలిపారు. రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ స్టాల్స్, యాంత్రికరణ పరికరాలను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు సాధించిన రైతులు తమ అనుభవాలను వివరిస్తూ ఇతర రైతులకు ప్రేరణనిచ్చారు. అనంతరం జిల్లాకు సంబంధించిన రూ.107 కోట్ల మెగా చెక్కును మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ రైతులకు అందజేశారు. తరువాత వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బాడా అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ యోజన రెండో విడత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియా

**ఉయ్యాలవాడ నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** ఉయ్యాలవాడ మండల కేంద్రంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యోజన రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది.పంటలకు పిచికారి చేసేందుకు వీలుగా రైతులకు తక్కువ ఖర్చుతో ప్రభుత్వం ఇస్తున్న డ్రోన్ల ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన బియ్యపు ధాన్యాలు, రకరకాల విత్తనాల స్టాల్స్ లను మరియు ఎరువులు పురుగుమందుల స్టాల్స్ లను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గానికి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా విడుదలైన రూ. 29.13 కోట్ల చెక్కును ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుని కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిధులను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ మొదటి విడతలో ఆళ్లగడ్డ నియోజకవర్గానికి రూ. 29 కోట్లు, అలాగే రెండో విడతలో రూ. 29.13 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉయ్యాలవాడ మండలానికి మాత్రమే రూ. 3.69 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అలాగే పలు





అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించినట్టు ఎమ్మెల్యే వివరించారు. రూపనగుడి పంచాయతీ బిల్డింగ్ రూ. 32 లక్షలు అల్లూరు హాస్పిటల్ రూ. 36 లక్షలు ఇంజెడు హాస్పిటల్ రూ. 36 లక్షలు జంబులదిన్నె రూ. 36 లక్షలు హరివరం రూ. 36 లక్షలు అనంతరం తక్కువ ఖర్చుతో రైతుల కోసం డ్రోన్ల ద్వారా పిచికారి చేసేందుకు వీలుగా సబ్సిడీలు ఇవ్వడంతో రైతులకు అదనపు భారం తగ్గుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు నాయకుల చుట్టూ తిరగక తప్పలేదని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ కావడం రైతులకు పెద్ద ఆదరణగా మారిందని ఆమె తెలిపారు. రాయలసీమకు నీటిని తీసుకురావడం కూటమి ప్రభుత్వం సాధ్యంచేసిన గొప్ప విజయం అని చెప్పిన అఖిలప్రియ, గత ప్రభుత్వ కాలంలో యూరియా సంక్షోభంతో రైతులు ఇబ్బందులు పడ్డారని, అయితే ప్రస్తుత ప్రభుత్వంలో యూరియా నిరంతర సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల ఆదాయవృద్ధి కోసం పొలాల్లో సోలార్ పవర్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని, దీని ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే అఖిలప్రియ సూచించారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి


**అనంతపురం, నవంబర్ 19 :(ప్రజాజ్యోతి ప్రతినిధి) –** నగరంలోని జిల్లా గ్రంథాలయంలో బుధవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ఆరవ రోజున కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ అధ్యక్షతన నిర్వహించగా, కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ శ్రీమతి స్వప్న, అడ్వకేట్ గాజుల పద్మజ, డాక్టర్ ఎమ్ఎస్ బృంద, అసిస్టెంట్ ప్రొఫసర్ ఆర్ట్స్ కాలేజీ కె.సువర్ణ, బిఎస్ఎన్ఎల్ అధికారి మోహన్, బ్రిలియంట్ కిడ్స్ ప్రైమరీ స్కూల్ కరెస్పాండంట్ జయంతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి వారు శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ఇందుకు సంబంధించిన అన్ని అవకాశాలు ప్రస్తుత సమాజంలో ఉన్నాయని, అందరూ గమనించాలని కోరారు. ముఖ్యముగా సెల్ ఫోన్ వల్ల పిల్లలు బాగా చెడు అలవాట్లకు గురి అవుతున్నారని, కావున చదువుపై శ్రద్ధ వహించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని వక్తలు తెలిపారు. ఈ రోజు పిల్లలకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు.




వక్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరియన్ పి.కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి.గోవిందు, సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జివిఎమ్ బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.
–


## అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల ఎమ్మెల్యే బీవీ

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**ఏమ్మిగనూరు నవంబర్ 19(ప్రజా జ్యోతి ):** అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల సందర్భంగా ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను రైతులు, స్థానికులతో కలిసి వర్చువల్‌గా వీక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని 38,318 మంది రైతులకు సంబంధించిన రూ.25.78 కోట్ల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి స్థానికులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్, వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, ఏవో, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.




**కర్నూలు ప్రతినిధి నవంబర్ 19 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కల్లూరు పరిధిలో సహకార సంఘం కార్యాలయంలో 72 వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా మెగా రక్త శిబిరాన్ని కల్లూరు సహకార సంఘం కార్యాలయం లో మెగా రక్త శిబిరం ఏర్పాటు చేసామని ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిఫ్ భాష తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆరిఫ్ బాషా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అధికారులు టి వెంకటకృష్ణ డి సి ఓ పి రామాంజనేయులు సీఈఓ శివలీల జిఎం ఉమామహేశ్వర్ రెడ్డి డీజీఎం నాగ రమణయ్య ఏ ఆర్ మరియు గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి అధ్యక్షులు ఖరీఫ్ భాష జనరల్ సెక్రెటరీ కాజాముద్దీన్ డివిజనల్ జనరల్ సెక్రెటరీ ఎన్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు

## రైతులతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.



**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** 2024 జనవరి 19న 'రా.. కదలి రా..!' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు. కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డ మీద టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాం. సూపర్ సిక్స్ హామీల అమలు సాధ్యమేనా అని ప్రశ్నించారు.సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చాం.ఇప్పటివరకు 46.85 లక్షల మంది రైతులకు రూ.14 వేలు చొప్పున జమ చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగింది. ఆర్థిక ఇబ్బందులున్నా. రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నాం. రైతుల పట్ల మా ప్రభుత్వానికి ఉండే చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. సాగు తీరు మారాలి. వ్యవసాయం లాభసాటి కావాలి. అన్నదాతల బతుకులు మారాలి.ప్రకృతి సేద్యంలో ఎవరు ముందుంటే. వారిదే భవిష్యత్తు. నేనూ రైతుబిడ్డనే. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. రైతుల అభివృద్ధి కోసం పంచసూత్రాలు తీసుకొచ్చాం. పంచసూత్రాలను అమలుచేస్తే. రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే. రైతులకు ఇబ్బందులు వస్తాయి అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కోటి సంతకాల సేకరణ ఉద్యమం




**నవంబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమం మరియు వై.యస్.ఆర్.సి.పి గ్రామ, వార్డు కమిటీల నియామకం గురించి ఈ నెల 23 మరియు 24 తేదీలలో కడప జిల్లా ఎంపీ వై.యస్ అవినాష్ రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి అలాగే పలువురు పార్టీ ఉన్నత స్థాయి నాయకుల ఆధ్వర్యంలో, నియోజకవర్గ స్థాయిలో వార్డు, గ్రామ కమిటీల సభ్యులతో జరగబోవు సమావేశానికి సంబంధించి నాయకులు మరియు కార్యకర్తలను ఉద్దేశించి ఇవాళ ప్రొద్దుటూరులోని ఆయన స్వగృహంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేసిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ..

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** చిన్నారులను అభినందించి ఆశీర్వదించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్..ఈనెల14, 15, 16 తేదీల్లో కాకినాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన 39వ రాష్ట్రస్థాయి తైక్వాండో క్యోరుగి మరియు పూమ్సే పోటీల్లో స్కూల్ విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రదర్శనతో మెరిశారు. మొత్తం 10 పతకాలను గెలుచుకుని కృష్ణవేణి స్కూల్ కీర్తిని ఇనుమడింపజేశారు. సాధించిన పతకాల వివరాలు: రజత పతకాలు: 2 కాంస్య పతకాలు : 8 ఎస్కే. షాకీర్, టి.అభిరామ్ సిల్వర్ మెడల్ సాధించగా, తలారి సత్య బ్రూస్ లీ, తలారి సత్య గౌరవ్ లీ, హెచ్. నవనీత్, వై. గోకుల్ కృష్ణ, వై. చరణ్ తేజ్, బనావత్ ఉమామహేశ్వరి,బి. భవిష్య రెడ్డి, పి.ఆస్పియా ఐమాన్ లు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ విద్యార్థులకు మెడల్స్ ను అందజేసి ఆశీర్వదించారు.



రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించే విధంగా చిన్నారులను తీర్చి దిద్దిన కోచ్ తులసిరామ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి, ఇంచార్జ్ కె.శశికళ,పిఈటి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** స్థానిక ఏపీ యుఎస్ కార్యాలయం లో మొదటగా ఝాన్సీ లక్ష్మీ బాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ వి సుధాకర్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.వారు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీ బాయి భారత స్వాతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర వహించారని తెలిపారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ నరసింహులు గారు , కొండుపల్లి ప్రధానోపాధ్యాయులు ,భారతదేశంలోని మహిళలను స్వతంత్రం కోసం పోరాటాలు చేసేలా ప్రేరణ కలిగించారని తెలిపారు.ముఖ్య వక్తగా పాల్గొన్న గంగాధర్ ,నంద్యాల జిల్లా సహ కార్యవాహ గారు మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటులో బ్రిటిష్ ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా ఝాన్సీ కోటను రక్షించుకునేందుకు చివరి రక్తము బొట్టు వరకు పోరాటము చేశారు.ఆమె భారతీయ యువతులకు స్ఫూర్తి ప్రధాత.ఆమె ధైర్య సాహసాలు నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీపతి,జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సంయోజక్ శ్రీ రామక్రిష్ణ గారు విప్ర నారాయణ ఆచారి. బుచ్చిబాబు,కన్నయ్య, వెంకట రమేష్ ,రామాంజనేయులు ఉపాధ్యాయులు శ్రీ కె.నాగరాజు, శ్రీనివాసరెడ్డి,మొదలైన పాల్గొన్నారు.

## జిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన కమిటీలో ఎస్సీ ఎస్టీ బీసీలకు స్థానం కల్పించాల ని: మంచు ఫెర్రర్ కి తలారి. వెంకటేష్ వినతి



**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయుటకు నోటిఫికేషన్ వచ్చి న సందర్భంగా ఈ నూతన కమిటీలో రూల్ ఆఫ్ రిజర్వేష న్ ప్రకారం. ఎస్సీ ఎస్టీ బీసీలకు. జిల్లా కమిటీ లో ప్రతినిత్యం కల్పించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సలహాదారులు మంచు.ఫెర్రర్ ని అనంతపురం నగరం నందు వారి క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ కలిసి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగినది.అలాగే కొందరు అవినీతి పాల్పడుతున్న దొంగ సర్టిఫికెట్లు ద్వారా క్రికెట్ ఆడు తున్న వారికి సహకరిస్తున్న అక్రమ కోచ్ లు క్రికెట్ సంబం ధించిన వారి మీద చర్యలు తీసుకోవాలని తలారి వెంకటేష్ మాదిగ కోరారు.

## కొలిక్కి వచ్చిన సత్రం వివాదం

**ఆర్యవైశ్య సత్రం కంకిపాటి వంశీకులదే**

**.అధ్యక్షుడు యండపల్లి శేఖర్ వెల్లడి**

**.అన్ని కులాల వాళ్ళు ఫంక్షన్లు జరుపుకోవచ్చు**



**తాళ్లపూడి,నవంబర్19, ప్రజాజ్యోతి** 1912 సంవత్సరంలో కల్లూరి రామ భద్ర చయనులు తాళ్లపూడి బస్టాండ్ సమీపంలో పాదచారులకు, దూరప్రాంత రైతులకు చందా సత్రం నిర్వహించి తదనంతరం కంకిపాటి శరభయ్య వంశీకులకు స్థలం అప్పగించారని అప్పటి నుండి కంకిపాటి వంశీకుల ఆధ్వర్యంలోనే ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో చందా సత్రం నడుస్తుందని తాళ్లపూడి ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ అధ్యక్షులు యండపల్లి శేఖర్ తెలిపారు. ఈ మధ్య కాలంలో ఆర్య వైశ్య సంఘంలో కొన్ని వివాదాల నడుమ సత్రం పేరు మార్చిన కారణంగా గొడవలు జరిగాయని అయితే ఆర్య వైశ్య సంఘ పెద్ద సింహాద్రి జనార్ధన్ మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ గోకవరపు బాబులు సత్రం అధ్యక్షులు యండపల్లి శేఖర్ లు ఇరు వర్గాలను సమావేశపరిచి అందర్నీ సమన్వయం పరిచి రాజీ కుదిర్చి కంకిపాటి వంశీకులనే శాశ్వత ధర్మకర్తగా ఉండేలా తీర్మానించుకుని ఆర్య వైశ్య కళ్యాణ మండపం పేరును మళ్లీ రాయడం జరిగిందని అన్నారు. ఈ కళ్యాణ మండపంలో అన్ని కులాల వారు ఫంక్షన్లు జరుపుకోవచ్చని మాంసాహారం నిషేధమన్నారు. సత్రం గొడవల నేపథ్యంలో ఇటీవల కాలంలో తాళ్లపూడి గ్రామానికి విచ్చేసిన వాసవి పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి బాలాజీ స్వామిజికి తాళ్లపూడి ఆర్య వైశ్య సంఘం తరఫు పెద్దల నుండి సరైన గౌరవం దక్కలేదని పలువురు ఆర్య వైశ్యులు మాట్లాడుకోవడం, సత్రం విషయంలో ఇన్ని గొడవలు జరగడానికి కారణమైన మూలాలను గుర్తించే పనిలో ఆర్య వైశ్యులు ఉన్నట్లు సమాచారం

## తాడిపూడి గ్రామానికి త్రాగు నీరు అందించిన అధికారులు



**తాళ్లపూడి,నవంబర్ 19,ప్రజాజ్యోతిజి** తాళ్లపూడి మండలపరిధిలోని తాడిపూడి గ్రామంలో సుమారు నాలుగు రోజుల నుండి త్రాగునీరు రాక ప్రజలు ఇబ్బంది పడటమే కాక, చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లి మంచినీటిని తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని గతంలో కూడా రెండేసి రోజులు మంచినీరు రాని పరిస్థితి ఉందని యువ ప్రెస్ టీం లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి తాడిపూడి గ్రామానికి బుధవారం త్రాగునీరు సరఫరా చేశారు. గ్రామ సమస్యలపై వార్తలు ప్రచురిస్తున్న తాళ్లపూడి యువ ప్రెస్ టీం సభ్యులను గ్రామస్తులు అభినందించారు

## హరిహర క్షేత్రంలో భారీ అన్నదానం

**.సామూహిక వ్రతాలు**



**తాళ్లపూడి,నవంబర్19, ప్రజాజ్యోతిజి** తాళ్లపూడి పుష్కర ఘాట్ వద్ద హరిహర క్షేత్రంగా పేరుపొందిన పురాతన గౌతమేశ్వర స్వామి రమా సత్యనారాయణ స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన కార్తిక వన సమారాధనలో భారీసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.కార్తీకమాసం చివరి రోజు కావడంతో సమీప గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఉసిరి చెట్టు నీడలో భోజనాలు ఏర్పాటు చేసారు.సుమారు డబ్బై సంవత్సరాల క్రితం సాధువుగారు అనే ఆయన నెలకొల్పిన సంప్రదాయాన్ని కొనసాగింపులో భాగంగా ప్రతీ ఏటా వనభోజనాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు కవల శ్రీనివాస్ తెలిపారు. టి టి డి హిందూ ధర్మ ప్రచార పరిషత్ పురాణ ఉపన్యా సకులు పరస రాధాకృష్ణ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. చివరిరోజు కావడంతో చుట్టుప్రక్కల గ్రామాలనుంచి భక్తులు తరలి రావడం తో ప్రాంగణం కిటకిట లాడింది .రేకపల్లి వీరాస్వామి మాస్టారు రమాదేవి దంపతులు పూజా సామాగ్రిని ఉచితంగా అందించారు. కవల శ్రీనివాస్ , డి.వి.వి.సత్యనారా యణ ,సింగం శివరామకృష్ణ , దూడల మునేశ్వర రావు, కిల్లాని అప్పారావు,గోలి శ్రీనివాస్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు

## ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన ఎఫ్ సి ఐ ఏపీ డైరెక్టర్. వనగొంది. విజయలక్ష్మి



**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** శ్రీసత్యసాయిబాబా శతజయంతి ఉత్సవ వేడుకల లో పాల్గొనేందుకు పుట్టపర్తికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీని మర్యాదపూ ర్వకంగా కలిసిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.. ఎఫ్ సి ఐ ఏపీ డైరెక్టర్ వనగొంది.విజయలక్ష్మి బీజేపీ పార్టీ లో కష్టపడి పనిచేసినం దుకు వారితో కలిసే భాగ్యం లభించింది.ఇది నా అదృష్టం గా భావిస్తున్నానని విజయ లక్ష్మి తెలిపారు.

## కర్నూల్ నగర నాయి బ్రాహ్మణ కార్తీక వనభోజనం.



**కర్నూలు ప్రతినిధి నవంబర్ 19 ( ప్రజాజ్యోతి న్యూస్ )** కర్నూలు మండలం వెంకన్న బావి గుడి దగ్గర కర్నూల్ నగర నాయి బ్రాహ్మణ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమం చేపట్టారు. కర్నూల్ నగర నాయి బ్రాహ్మణ కార్తిక వనభోజనానికి నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ఏం బి బి ఎస్ లో సీటు సాధించిన విద్యార్థిని చాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. మన పిల్లలు మంచి చదువులు చదువుకొని ఉద్యోగాలలో స్థిరపడాలని కుటుంబాలలో ఉన్న ఆర్థిక సమస్యలు తొలగిపోయి కుటుంబాలు మంచి స్థాయిలో మనమందరము ఐక్యమత్తతో ఉండాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణుల స్త్రీలు పురుషులు అత్యధికనంగా పాల్గొన్నారు

## ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత... స్వయం ఉపాధిని ఎంచుకోవడం హర్షనీయం

**: జనసేన వాసగిరి మణికంఠ**



**గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి):**ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వయం ఉపాధిని ఎంచుకోవ డం హర్షనీయం గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ అన్నారు. బుధవారం యువత వినూత్న రీతిలో మొదలుపెట్టిన (ఫోన్ కాల్ తో పలు రకాల సర్వీసు లు) గుంతకల్లు లోకల్ బాయ్స్ సర్వీస్ బ్రోచర్స్ ని గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ చిన్నదైనా,పెద్దదైనా సిగ్గు పడకుండా ఏదో ఒక పనిచేస్తూ యువత తమ కాళ్ళ మీద తాము నిలబడాలి.'శ్రమ విలు వ తెలిసిన వాళ్ళు తాము కష్ట పడి సంపాదించిన డబ్బులతో బతకాలని కోరుకుంటారు. అలాంటి ఆలోచన చేసి పదిమందికి స్ఫూర్తిగా నిలిచిన గుంతకల్లు లోకల్ బాయ్స్ సర్వీస్ టీమును ప్రత్యేకంగా అభినందించారు.ఒక్క ఫోన్ కాల్ తో పలు రకాల సర్వీసు ల్ని ఫాస్ట్ డెలివరీ చేయగలరు 9490840740 ఈ కార్యక్రమంలో సురేష్,సంజీవ్, హరీష్, శివ, దేవేంద్ర ,మాదయ్య మరియు జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ తదిత రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థి తాజ్ బాబా ఎంపిక.




**రుద్రవరం నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాణించారు. నంద్యాలలో జరిగిన ఈ పోటీల్లో ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ10వ తరగతి విద్యార్థి ఎం తాజ్ బాబా అత్యుత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి అండర్17 బేస్‌బాల్ పోటీలకు అర్హత సాధించాడన్నారు. రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన బోతున్నట్లు పీడీ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థి మరింత ప్రతిభ చూపి జాతీయస్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ వైస్ ప్రిన్సిపాల్ రజినీ, నజియా,బషీర్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## గుత్తిలో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కి విశేష స్పందన.



**గుత్తి నవంబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** గుత్తి పట్టణంలోని వైయస్సార్ విగ్రహం దగ్గర బుధవారం వైస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కు విశేష స్పందన లభించింది.ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి హాజరై వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మైనుద్దీన్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు యువత హాజరై సంతకాలు చేశారని ఈ స్పందన చూసి అయిన ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి ప్రైవేటీకరణ ని విరివించుకోవాలని లేకుంటే ముమ్ముందు పెద్ద కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వం కు కక్ష సాధింపులు తప్ప పరిపాలన పై దృష్టి పెట్టలేదని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు క్రషర్ మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి రంగారెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మైనుద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి,ఎంపీపీ విశాలాక్షి ,సీనియర్ నాయకులు మాజీ పట్టణ, మండల కన్వీనర్ హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి, మరియు విద్యార్థులు,వైసీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మరో మోసం.. మొన్న అదితీ ఇప్పుడు శ్రియ

టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత ఏది నిజమో ఏది అబద్ధమో అర్థం కావట్లేదు. ఎందుకంటే మన పేరుని, ఫోన్ నంబర్లని ఎంతలా మోసాలకు ఉపయోగిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు టాలీవుడ్ హీరోయిన్లు కూడా ఇలాంటి ఓ స్కామ్ బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితమే హీరోయిన్ అదితీ రావు హైదరీ తన పేరుతో వాట్సాప్‌లో మోసం జరుగుతుందని బయటపెట్టగా.. ఇప్పుడు ఇదే తరహాలో తన పేరుతోనూ జరుగుతోందని శ్రియ పోస్ట్ పెట్టింది. ఇప్పుడు ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం శ్రియ ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో ఓ తన ఫొటోతో ఉన్న ఫోన్ నంబర్ స్క్రీన్ షాట్ తీసి పెట్టింది. ఇది తన నంబర్ కాదని, తన పేరుతో సెలబ్రిటీలకు మెసేజ్ చేసి వాళ్ల టైమ్ వేస్ట్ చేయొద్దని పేర్కొంది. తాను అభిమానించే వ్యక్తులకు.. కలిసి సినిమాలు చేయాలని ఉందని చెబుతూ సదరు వ్యక్తి ఫేక్ వాట్సాప్ ఖాతా నుంచి మెసేజులు పెడుతున్నాడని, ఇది తన దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చింది. దీనిపట్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. శ్రియ కెరీర్ విషయానికొస్తే అప్పట్లో తెలుగు, తమిళ, హిందీలో హీరోయిన్‌గా చేసింది. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్, ఐటమ్ సాంగ్స్ చేస్తోంది. ఈ ఏడాది 'మిరాయ్'లో తల్లిగా ఆకట్టుకుంది. ప్రస్తుతం 'నాన్ వయలెన్స్' అనే తమిళ మూవీ చేస్తోంది.

# నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం: నాగచైతన్య



"ఒక నటుడిగా, ప్రేక్షకుడిగా నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం. కోవిడ్ తర్వాత అందరూ యాక్షన్ , సినిమాటిక్ యూనివర్స్, కొత్త వరల్డ్ నేపథ్యంలో వచ్చే సినిమాలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెప్పారు. కానీ ప్రేమకథలు థియేటర్స్‌లోకి వస్తే, విజయాలు సాధిస్తాయని ఇటీవల మరోసారి ప్రూవ్ అయ్యింది. లవ్‌స్టోరీస్ టైమ్‌లెస్" అని చెప్పారు నాగచైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా, సుమ కనకాల కీలక పాత్రలో నటించిన చిత్రం 'ప్రేమంటే..'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా హాజరై, బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. తొలి టికెట్‌ను రూ.లక్షా పదహారువేల నూటపదహార్లకు కడివేలు సాయి కొనుగోలు చేశారు. నాగచైతన్య మాట్లాడుతూ%-% "ఇండస్ట్రీలో ఉన్న విలక్షణ నటుల్లో ప్రియదర్శి ఒకరు. స్మాల్, బిగ్ బడ్జెట్ చిత్రాలు.. హారర్, కామెడీ, యాక్షన్ , లీడ్ యాక్టర్, హీరో... ఇలా తను ఒక మంచి కెరీర్‌ను బిల్డ్ చేసుకున్నాడు. నవనీత్ ఓ ఫ్రెష్ లవ్‌స్టోరీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నందుకు హ్యాపీగా ఉంది. సుమగారు యాక్ట్ చేయడం ఓ సర్‌ప్రైజ్. ఈ టీమ్ అందరికీ శుభాకాంక్షలు" అని చెప్పారు. "ప్రియదర్శి మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడు. నవనీత్ టెన్షన్ లేకుండా కనిపిస్తున్నాడు. సినిమా బాగా వచ్చిందనుకుంటున్నాను. చిన్న సినిమాలు బాగా ఆడుతున్న టైమ్ ఇది. ఈ యంగ్ టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు శేఖర్ కమ్ముల. "ఏషియన్స్ ప్రొడక్షన్స్ హౌస్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో నేను సినిమా చేసే అవకాశాన్ని ఫ్యాన్స్ ప్రేమ వల్లే పొందగలిగాను" అన్నారు ప్రియదర్శి. "పెళ్లయిన తర్వాత ఎంత కొట్లాడుకున్నా, ఎంత అరుచుకున్నా, ఒక చాయ్ తాగుతూ మాట్లాడుకుని ఎలా సాల్వ్ చేసుకోవచ్చు' అన్నదే ఈ సినిమా కథ" అని తెలి?రు నవనీత్. తెలుగు పరిశ్రమలోనివారిపై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నవారిని హైపర్ ఆది విమర్శించారు. నిర్మాతలు సురేష్‌బాబు, జాన్వీ నారంగ్ మాట్లాడారు.

# ఏడాదిన్నర తర్వాత.. థియేటర్లలోకి అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్'




ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను పలుకరించింది అనుపమ పరమేశ్వరన్. 2025లో డ్రాగన్, పరదా, కిష్కింధపురి, జేఎస్‌కే.. జానకి వీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ది పెట్ డిటెక్టివ్, బైసన్ సినిమాలతో మంచి హిట్స్ అందుకుంది. అనుపమ పరమేశ్వరన్ నటించిన తమిళ చిత్రం లాక్‌డౌన్ ఏఆర్ జీవా డైరెక్ట్ చేసిన ఈ మూవీ 2024 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాలతో వాయిదా పడ్డది. ఫైనల్‌గా ఈ చిత్రం విడుదలకు రెడీ అయింది. మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. అనుపమ పరమేశ్వరన్ చీకటి గదిలో దిగాలుగా పడుకున్న స్టిల్‌తోపాటు ఏదో తెలియని బాధలో, ఆలోచనలో ఉన్నట్టుగా ఉన్న లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి కేఏ శక్తివేల్ సినిమాటోగ్రఫర్. చార్లీ, నిరోషా, ప్రియా వెంకట్, లివింగ్ స్టన్, ఇందుమతి, రాజ్‌కుమార్, షామ్జి, లొల్లు సభా మారన్, వినాయక్ రాజ్, విధు, అభిరామి, రేవతి, సంజీవీ, ప్రియా గణేశ్, ఆశ ఇతర కీలక పాత్రల్లో నటించారు. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



# రానా సతీమణి మిహికా కళాత్మక ఈవెంట్.. హైదరాబాద్‌లోనే తొలిసారిగా!

హైదరాబాద్ సరికొత్త ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. ఆర్ట్ కనెక్ట్ ఆధ్వర్యంలో సరికొత్త కాంటెపరరీ నౌ అనే కళాత్మక కార్యక్రమం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 34 మంది సీనియర్ కళాకారుల కళలను ప్రదర్శించనున్నారు. హైదరాబాద్‌లో తొలిసారి ఈ ఈవెంట్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ ప్రదర్శన నవంబర్ 21 నుంచి 25 వరకు ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియో సమీపంలో ఉన్న స్పిరిట్ కనెక్ట్‌లో జరగనుంది. ఈ ఈవెంట్‌లో చెన్నైకి చెందిన అశ్వితాస్‌తో కలిసి ఓజాస్ ఆర్ట్, అసైన్, ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీ, ఆర్ట్ అలైవ్ గ్యాలరీతో కలిసి ఆర్ట్ షోను ఆర్ట్ కనెక్ట్ హైదరాబాద్ ప్రదర్శించనుంది. ఇది కేవలం ఒక కళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళలను ప్రతిబింబించడానికి, ప్రారంభించడానికి ఇదొక ఆహ్వానమని ఆర్ట్ కనెక్ట్ వ్యవస్థాపకురాలు, రానా సతీమణి మిహీకా దగ్గుబాటి తెలిపారు. ఈ సందర్భంగా అశ్విత డైరెక్టర్ అశ్విన్ ఈ రాజగోపాలన్ మాట్లాడుతూ.. 'ఆర్ట్ కనెక్ట్‌తో మా సహకారం ఆలోచనాత్మక, సాంస్కృతిక సంభాషణకు భాగస్వామ్యంలాంటిది. జ్ఞాపకశక్తి, గుర్తింపు, రూపంతో మాట్లాడే రచనలను ఎదుర్కొనే అరుదైన అవకాశాన్ని కాంటెంపరరీ నౌ అందిస్తుందని' అన్నారు.



# వా వాతియార్ తెలుగు టైటిల్ ఇదే.. హైప్ పెంచుతోన్న కార్తీ నయా లుక్

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో ఒకడు కార్తీ ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నాడు. ఉప్పెన ఫేం కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో తమిళంతోపాటు తెలుగులో కూడా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక కార్తీ సినిమాలకు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంటుందని తెలిసిందే. తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ తెలుగు టైటిల్‌ను ఫిక్స్ చేసింది. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్‌తో రిలీజ్ కానుంది. కార్తీ ఖాకీ చొక్కాలో స్టైలిష్ రెడ్ గాగుల్స్ పెట్టుకుని డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్న పోస్టర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అన్నగారు వస్తారు చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. కార్తీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది సూపర్ హిట్‌గా నిలిచిన ఆవారా చిత్రం నవంబర్ 22న తెలుగులో రీరిలీజ్ కాబోతుందని తెలిసిందే.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com